www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
6-2-2024

సంపుటి : 20 సంచిక : 147

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## రేవంత్ నిర్ణయాలపై...
# తెలంగాణవాదుల్లో సానుకూలత

- జయజయహే రాష్ట్రగీతంగా మార్చడంపై హర్షాతిరేకాలు
- రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి
- మార్గదర్శకాలు రూపొందిస్తున్న రవాణాశాఖ
- పాత నంబర్లు యధావిధిగా ఉంటామంటున్న అధికారులు
- జాతి అస్తిత్వం కోసమే అంటూ రేవంత్ ట్వీట్

*తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణకు సంబంధిచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించచింది. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది.*



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న నెంబర్లు ప్లేట్లు అన్నీ మార్చుకోవాలా అన్న చర్చ నడుస్తుంది. ఇప్పటి వరకు ఉన్న అనధికారిక సమాచారం మేరకు టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత.. అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు టీజీ కేటాయిస్తారు. ఏపీ పోయి.. టీఎస్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నెంబర్లను మార్చు కోవాల్సిన అవసరం లేదు. అవి యధావిధిగా కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ➤ మిగతా 2వ పేజీలో..

## వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి...
# 400 సీట్లు



- 370సీట్లతో బిజెపి మూడోసారి అధికారం చేపడుతుంది
- విపక్షాలకు అక్కడ కూర్చునే అలవాటు అయ్యింది
- కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో విఫలం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోదీ విసుర్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దేశ ప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే.. దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయన్నారు. ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితమవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగా కష్టపడుతున్నారని చురకలంటించారు. వంద రోజుల్లో మూడోసారి ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్ అని ఖర్గే కూడా అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని, ఎన్డీయేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు. ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటారని ప్రధాని తెగేసి చెప్పారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ ఒకే ప్రాడెక్ట్‌ను మళ్లీ లాంచ్ చేసే ప్రయత్నం చేస్తోందని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఫల ప్రాడెక్ట్‌ను ఎన్ని సార్లు లాంచ్ చేస్తారని ప్రశ్నించారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పరాకాష్ట అని విమర్శించారు. ఇతర విపక్ష పార్టీలను కాంగ్రెస్ ఎదగనీయలేదని, పార్లమెంటును, ➤ మిగతా 2వ పేజీలో..



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన
## చండీగఢ్ మేయర్ ఎన్నిక
సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతి

చండీగఢ్ మేయర్ ఎన్నిక నిర్వహణ తీరుపై సుప్రీం కోర్టు దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఎన్నిక పక్రియ వీడియోను వీక్షించిన సర్వోన్నత న్యాయస్థానం.. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను పాడుచేసినట్లు ప్రాథమికంగా వెల్లడవుతోందని తెలిపింది.

4



మనీష్ సిసోడియాకు
## స్వల్ప ఊరట
వారానికోసారి భార్యను కలిసేందుకు అనుమతి

మద్యం కుంభకోణం కేసులో ఏడాదిగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియాకు కొంత ఉపశమనం లభించింది.

4

మొక్కుబడి ప్రసంగాలతో
## లాభం లేదు
ప్రజల సమస్యలపై కానారని చిత్తశుద్ధి



ఫ్లోర్ లీడర్ ఎంపికలో
## బిజెపి మల్లగుల్లాలు
రెండు నెలలు దాటినా కొలిక్కిరాని నేత ఎంపిక



2

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** త్వరలోనే అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖారారయ్యింది. అయినా బిజెపి తన ఫ్లోర్ లీడర్ ఎవరో తేల్చుకోలేక పోతున్నది.

## అసలు రండ రేవంత్
- తెలంగాణ తెచ్చిన వీరుడు కెసిఆర్
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎదురుదాడి

పదేళ్ల కెసిఆర్ పాలనలో
## ప్రాజెక్టులను అప్పగించలే



- రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత
- సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

*కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.*

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్థ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించాయన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన ➤ 2వ పేజీలో..

## లక్నో జైలులో
## హెచ్ఐవి కలకలం
63 మంది ఖైదీలకు నిర్ధారణ



**లక్నో :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో జిల్లా కారాగారంలో కలకలం రేగింది. అందులో శిక్ష అనుభవిస్తున్న 63 మంది ఖైదీలకు హెచ్ఐవీ పాజిటివ్ అని నిర్ధరణ అయ్యింది. డిసెంబర్‌లో నిర్వహించిన పరీక్షల్లో 36 మందికి ఈ వైరస్ సోకినట్లు తేలగా.. తాజాగా ఆ సంఖ్య మరింత పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. ➤ 2వ పేజీలో..

## హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరట
*సెనేట్ ఆమోదానికి కీలక బిల్లు*




**వాషింగ్టన్ :** అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ధి చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో 'జాతీయ భద్రతా ఒప్పందానికి' ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు, 21 ఏళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ , ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు పక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి ఏడాది సమయం పడుతుంది. దీనివల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ➤ 2వ పేజీలో..

అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల
## బండారం బయటపెడతాం
- మాజీ సిఎస్ సోమేశ్ బూబాగోతం కూడా వెల్లడిస్తాం
- కమీషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్ఎస్ నేత విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండిరం బయట పడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ధరణి పేరుతో కోట్లు దోచుకున్నారని.. ➤ 2వ పేజీలో..

# పేదల సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన



- బడుగు, బలహీరవర్గాల అభ్యున్నతికి కృషి
- సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలకు లబ్ధి
- పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది
- విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు
- అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు
- నాడునేడుతో ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

**అమరావతి:** జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పని చేస్తోందని శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలు లబ్ధి పొందాయన్నారు. పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. శాసన మండలి, శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం. మన బడి, నాడు - నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు తెచ్చాం. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. ➤ 2వ పేజీలో..

## వరంగల్ పార్లమెంటు బరిలో ఆనంద్ కుమార్



**పరకాల ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** సెయింట్ పాల్స్ స్కూల్స్ అధినేత, సేవా తత్పరుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఆనంద్ కుమార్ కు రాష్ట్రం నుండే కాక ఢిల్లీ వరకు కూడా కాంగ్రెస్ పెద్దల తో సత్సంబంధాలు ఉన్నాయి. దళితుల, రైతుల సమస్యలపై పలుమార్లు ఢిల్లీ స్థాయిలో ఆయన చర్చలు జరిపారు, 2



## విద్యార్థినుల ఆత్మహత్యపై...
# అనుమానాలు



- మృతదేహాలపై గాయాల మరకలు
- హాస్టల్ ఎదుట బంధువుల ఆందోళన
- వార్డెన్ సహా పలువురి అరెస్ట్

**భువనగిరి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** భువనగిరి జిల్లా కేంద్రంలోని హాస్టల్ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల భవ్య (15), వైష్ణవి (15)ల ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు, పంటిగాట్లు ఉన్నట్లు ఇరువురి బాలికల కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికల హాస్టల్ లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తమకు తెలిసిందని వారు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్ పైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులకు సద్దిచెప్పారు. మరోవైపు, ఈ కేసులో వార్డెన్ శైలజతో పాటు వంట మనుషులు, పీఈటీ, ట్యూషన్ టీచర్, ➤ 2వ పేజీలో..

# విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు

ఓ ఆటో డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి వారిని విచారిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) హాస్టల్ లో ఉంటూ పట్టణంలోని రెడ్డివాడ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. రోజూ మాదిరిగానే శనివారం స్కూలుకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం హాస్టల్ కు వచ్చారు. తర్వాత వసతి గృహంలో నిర్వహించే ట్యూషన్ కు హాజరు కాలేదు. టీచర్ పిలిచినా.. తాము రాత్రి భోజనం చేసి వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. భోజనానికి కూడా రాకపోవడంతో ఓ విద్యార్థిని వారి గది వద్దకు వెళ్లి చూడగా.. ఇద్దరు విద్యార్థినులు రెండు ఫ్యాన్లకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయగా.. వారు వెంటనే అంబులెన్సును రప్పించి ఇద్దరినీ జిల్లా కేంద్రా సుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు.

సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. స్నేహితులైన ఇద్దరు బాలికలు తమను వేధింపులకు గురి చేశారంటూ కొందరు 7వ తరగతి విద్యార్థినులు పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె వసతి గృహం వా÷-డ్గ÷న్ శైలజకు సమాచారం ఇవ్వగా.. ఆమె ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో తమపై ఫిర్యాదు చేశారనే మనస్తాపంతో, అవమానంగా భావించిన ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలంలో పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభ్యమైంది. 'మేము వెళ్లిపోతున్నం దుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేం తప్పు చేయకపోయినా అందరూ మమ్మల్ని మాటలు అంటుంటే వాటిని తీసుకోలేకపోతున్నాం. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవ్వరూ నమ్మడం లేదు. మా బాధ ఎవరికీ చెప్పుకోలేక ఇలా వెళ్లిపోతున్నాం. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చెయ్యండి.' అని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. అయితే, తమ పిల్లలది ఆత్మహత్య కాదని.. హత్య అని విచారించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

## అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల బండారం బయటపెడతాం

వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమీషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దక్షిణ తెలంగాణను నట్టేట ముంచి.. ప్రస్తుతం ఇక్కడ తాగునీరు లేకుండా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్ ఏనాడూ ఆ ప్రాజెక్టును పట్టించు కోలేదని చెప్పారు. కాళేశ్వరం కంటే ఏడాది ముందు మొదలు పెట్టిన డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగి పోయిందన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కై దక్షిణ తెలంగాణను సీఎం కేసీఆర్ నాశనం చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ తర్వాత నల్గొండలో మీటింగ్ పెడితే ప్రజల్లో కేసీఆర్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. నల్గొండకు కేసీఆర్ వస్తే ప్రజలు తిరగబడి తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. బస్సులో వస్తే రోడ్లపై ఆపి కొడతారని.. మిలిట్రీను తెచ్చుకున్నా సరే.. కేసీఆర్‌కు ప్రజల చేతిలో పరాభవం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ప్రజలకు చేసిన మోసాలకు కేసీఆర్, హరీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసింది మామూలు మోసం కాదని..జిల్లాకు జరిగిన అన్యాయం తలచుకుంటేనే తన రక్తం మరిగిపోతోందన్నారు. ఒక్కో ఎమ్మెల్యేను 50, 60 వేల ఓట్లతో ఓడించినా బుద్ధి రాలేదా..? అని ప్రశ్నించారు. చీఫ్ ఇంజనీర్ అయిన కేసీఆర్ ప్రాజెక్టులు ఆగం చేశారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్, కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అంటేనే బొందల పార్టీ అని ఎద్దేవా చేశారు. నల్గొండ, భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాదన్నారు. మూట ముల్లె రెడీ చేసుకుని దుబాయ్ వెళ్లేందుకు కేసీఆర్ స్పెషల్ ÷÷-లట్ రెడీ చేసుకున్నారని సెటైర్లు వేశారు. తెలంగాణలో నీటి ప్రాజెక్టుల విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. కేఆర్ఎంబీకు కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్పగించిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో నిప్పులు చెరిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏపీకు మేలు జరిగేలా చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గులాబీ పార్టీ నేతలు ప్రతి ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట

న్యూఢిల్లీ: అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి కలిసేందుకు దిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు సోమవారం ఆప్ నేతకు అనుమతినిచ్చింది. తన భార్యను వారానికోసారి కలిసేందుకు కస్టడీ పెరోల్‌కు అనుమతించాలని ఆయన అభ్యర్థించగా కోర్టు అందుకు అంగీకరించింది. న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ఫిబ్రవరి 2న దరఖాస్తుపై ఈడీకి నోటీసు జారీ చేస్తూ, మొదటి దరఖాస్తు తన రెగ్యులర్ బెయిల్ కోసం, రెండవది అనారోగ్యంతో ఉన్న భార్యను వారానికి రెండు రోజులు కలిసేందుకు కస్టడీ పెరోల్ కోసం అని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 26న మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. మార్చి 9న ఈడీ అరెస్టు చేసింది. నిందితుడు మనీష్ సిసోడియా కార్యకలాపాల వల్ల దాదాపు రూ.622 కోట్ల కుంభకోణం జరిగిందని ఈడీ ఆరోపించింది. ఆయన ముందస్తు బెయిల్ దరఖాస్తులను హైకోర్టు, ట్రయల్ కోర్టు గత ఏడాది మే 30న తిరస్కరించాయి.

## లక్నో జైలులో హెచ్ఐవి కలకలం

అయితే, వైరస్ వ్యాప్తికి గల కారణాలపై స్పష్టత కొరవడింది. వీరిలో చాలామందికి డ్రగ్స్ తీసుకునే అలవాటుందని, వాటిని శరీరంలోకి ఎక్కించుకునే క్రమంలో ఒకరు ఉపయోగించిన సిరంజిని మరొకరు వాడటం వల్లే ఈ వైరస్ వ్యాపించిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. వీరందరికీ ముందే హెచ్ఐవీ ఉందని, ఈ జైలులోకి వచ్చిన తర్వాత ఎవరికీ సంక్రమించలేదని అంటున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో బాధితులందరికీ లఖ్‌నవూలోని ఓ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఈ జైలులో ఇంతపెద్ద మొత్తంలో హెచ్ఐవీ కేసులు బయటపడటం ఇదే తొలిసారి. దీనికి గల కారణాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కేసులు నమోదుకావడంతో ఇక్కడి మిగతా ఖైదీల ఆరోగ్యం, భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. కేసుల సంఖ్య పెరగకుండా వైద్యారోగ్యశాఖ సూచన మేరకు నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

## హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరట

ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాదారులకు 'ఆటోమేటిక్‌గా వర్క్ ఆథరైజేషన్' కల్పించేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలపనున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. 'కొత్తగా తీసుకొస్తున్న బిల్లు మన దేశాన్ని బలోపేతం చేయడంతోపాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది' అని బైడెన్ తెలిపారు. 'ఈ విధానం కింద ఏటా 18 వేల మందికి ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను జారీ చేస్తారు. ఐదేళ్లలో సుమారు 1,58,000 మందికి లబ్ధి కలుగుతుంది. అలాగే, ఏడాదికి 25,000 మంది ఐ-1, ఐ-2, ఐ-3 వలసేతర వీసా (పర్యటకం, వైద్యం, వ్యాపారం వంటి తాత్కాలిక పనుల నిమిత్తం జారీ చేస్తారు) ఉన్నవారితోపాటు, లక్ష మంది హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది' అని వైట్‌హౌస్ వెల్లడించింది. హెచ్-4 వీసా కలిగిన వారు ఉద్యోగాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ.. 2015లో ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారికి ఆర్థికంగా కొంత ఊరట లభించింది.

## ఫ్లోర్ లీడర్ ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు

కొత్త ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలలు కావొస్తోంది. బీజేపీ ఇంతవరకు ఎ÷-లోర్ లీడర్ ఎవరన్నది ప్రకటించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలున్నారు. హైదరాబాద్ పరిధిలోని గోషామహల్ నుంచి రాజాసింగ్ విజయం సాధించారు. వీరిలో నిర్మల్ నుంచి గెలిచిన మహేశ్వర్ రెడ్డి, గోషామహల్ నుంచి విజయం సాధించిన రాజాసింగ్ గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనుభవం ఉంది. గత అసెంబ్లీ సెషన్ లో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి బీజేపీ తరఫున ఎక్కువ సేపు మాట్లాడారు. దీంతో ఆయనకు బీజేఎల్పీ లీడర్ పదవిని కట్టబెడతారని ప్రచారం జరిగింది. ఆదిలాబాద్ కు చెందిన పాయల్ శంకర్ కు గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం లేదు. అయితే పార్టీ కోసం అంకిత భావంతో పనిచేశారనే చర్చ ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి గానీ, పాయల్ శంకర్ కు గానీ దక్కే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది.ఈ నేపథ్యంలో బీసీ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇద్దరు మాత్రమే బీసీలు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీసీ సామాజికవర్గానికి చెందిన వారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని సూర్యాపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలో దీనిపై విస్తృతంగా చర్చ జరిగింది. బీజేపీ నేతలు మిగతా పార్టీలకు సవాలు విసిరారు. దమ్ముంటే బీసీని సీఎం చేస్తామని ప్రకటించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 8 చోట్ల విజయం సాధించడంతో ఎ÷-లోర్ లీడర్ ఎవరన్న చర్చ మొదలైంది. ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు రెండు నెలలు పూర్తయింది. ఈ నెల 8 నుంచి బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ తరుణంలో పార్టీ తరఫున గళం వినిపించేందుకు ఎ÷-లోర్ లీడర్ అవసరం. అన్ని పార్టీలు ఎ÷-లోర్ లీడర్లను ప్రకటించినా.. బీజేపీ మాత్రం ఎవరో చెప్పలేదు. రెండు మూడు రోజుల్లో ఫ్లోర్ లీడర్ న్ను÷నైల్ చేస్తారని తెలుస్తోంది. రాజకీయ అనుభవం ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇస్తే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సామాజిక వర్గానికే కట్టబెట్టినట్లవుతుందనే చర్చ ఉంది. బీసీకి ఇవ్వాలని భావిస్తే పాయల్ శంకర్, రాజాసింగ్ రేసులో ఉంటారు. వారిలో రాజాసింగ్ కు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్నా.. తెలుగు భాష మీద పట్టులేకపోవడం, అసెంబ్లీ రూల్స్ పై పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం, స్థానిక అంశాలపై గణాంకాలతో సుదీర్ఘంగా ప్రసంగించలేరనేవి ప్రతిబంధకాలుగా మారనున్నాయి. దీనికి తోడు రాజధానిలో మూడో పవర్ పాయింట్ వస్తుందనే గుబులు కమలం పెద్దలకు పట్టుకుందని సమాచారం. దీంతో ఆయనకు చెక్ పెడతారనే ప్రచారం ఉంది.

## పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

రేవంత్‌రెడ్డి మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసీఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతు న్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్ధతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యంచుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదన్న హరీష్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను అప్పగించదన్నారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థాయికి తీసుకువచ్చారని విమర్శలు చేశారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదన్న హరీష్ రావు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. కేఆర్ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరించారని.. అందుకే వివాదం మొదలైందన్నారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని అన్నారు. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తాను 19న ప్రెస్‌మీట్ పెట్టి కడిగిన తర్వాత మేలుకున్నారన్నారు. తాము ఒప్పుకోలేదని లేఖ రాశారని చెప్పారు. ఫిబ్రవరి 1న రెండో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని.. ఆ మీటింగులో కూడా ప్రాజెక్టులు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు మినిట్స్‌లో ఉందన్నారు. అందులో పవర్ హౌజ్‌ల అప్పగింతకు మాత్రమే అభ్యంతరం చెప్పారని.. నీటి ప్రాజెక్టులపై మాత్రం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారన్నారు. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజెక్టులు కేంద్రం చేతిలో పెట్టి అడుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నా రన్నారు. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి నీరు తరలిస్తే పదవుల కోసం పెదవులు మూసుకున్నది మేము కాదు. నీ పక్కన ఉన్న ఉత్తమ్ రెడ్డి, కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారు. 610, పులిచింతల, వైఎస్ అన్యాయానికి వ్యతిరేకంగా జూలై 4, 2005న మేము కేబినెట్ నుంచి బయటకు వచ్చాం.. మేము బయటకు వచ్చాక మూడు నెలలకు పోతిరెడ్డి జీఓ వచ్చింది. టీడీపీలో ఉండి రేవంత్ ఆనాడు పెదవులు మూసుకున్నారు. పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా పోరాడింది మేము, పీజేఆర్. పోతిరెడ్డిపాడుపై 40 రోజులు అసెంబ్లీనీ స్తంభింపజేసినం మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

## పేదల సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన

జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికా హారం అందిస్తున్నాం. ఇందు కోసం రూ.4,417 కోట్లు ఖర్చు చేశాం. అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది. జగ నన్న విద్యా కానుక కోసం ఇప్పటివరకూ రూ.3, 367 కోట్లు ఖర్చు చేశాం. డిజిటల్ లెర్నింగ్‌లో భాగంగా 8, 9 తరగతుల విద్యార్థు లకు 9,52925 ట్యాబ్స్ పంపిణీ చేశాం. వచ్చే ఏడాది జూన్ 1 నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ విధానం ప్రవేశ పెడతాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా బోధన ఉంటుం దని గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలో 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 1,142 పీహెచ్సీలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశాం. నాడు - నేడు ద్వారా ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకూ 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. ఇప్పటి వరకూ 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే సేవలందిం చాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నాం అని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అలాగే, రైతులు రాష్ట్రానికి వెన్నెముక అని.. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశా మని.. 53.53 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.33 వేల కోట్లు పంపిణీ చేసి నట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని అన్నారు. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ ఆక్వా హబ్ ఆఫ్ ఇండియాగా పేరొందిందని గవర్నర్ నజీర్ అన్నారు. 'రూ.50.30 కోట్లతో 35 ఆక్వా ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో ఉంది. 200 ఎడబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694 కోట్లు పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తెచ్చాం. 7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడితో చర్యలు చేపట్టాం.'

## వరంగల్ పార్లమెంటు బరిలో ఆనంద్ కుమార్



ఆనంద్ కుమార్ తన విద్యాసంస్థల ద్వారా వందలాది మందికి సేవలందిస్తున్నారు. విద్యార్థులకు బట్టలు, పుస్తకాలతో పాటు వివిధ సామాన్లు కూడా ఉచితంగా అందిస్తూ వారి చదువుకు దోహదపడుతున్నారు. మడికొండలోని ఆయన తన సొంత స్థలాన్ని సైతం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చారు. ఇవేకాక ఆనంద్ కుమార్ తండ్రి దామోదర్ రావు కూడా సేవాభావంలో ఉన్నవాడే. అలాగే ఆనంద్ కుమార్ తాతగారైన ఎమ్మెస్ రాజు, వారి నాన్నగారైన బెంజిమెన్ ఇలా మూడు తరాలుగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నవారే. కాంగ్రెస్ కార్యాలయానికి స్థలం ఇచ్చినట్లే ఆనంద్ కుమార్ తన గ్రామంలో హనుమాన్ మందిరానికి కూడా స్థలం ఇచ్చి ఓదార్యాన్ని చాటుకున్నారు. కాగా ఆనంద్ కుమార్ అభ్యర్థిత్వంపై దళితులు, క్రిస్టియన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఇస్తే బాగుంటుందంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గా కూడా పార్టీకి సేవలు అందిస్తున్నారు. ప్రజా సేవలో ఎప్పుడూ నిమగ్నమై ఉండే ఆనంద్ కుమార్ కు కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని ఆయన అభిమానులు కోరుతున్నారు.

## రేవంత్ నిర్ణయాలపై తెలంగాణ వాదుల్లో సానుకూలత

ఇదే పద్ధతి కొనసాగింది. అప్పటి వరకు ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లు యథావిధిగా కొనసాగాయి. ఇప్పుడు కూడా అంతే అంటున్నారు కొందరు అధికారులు. ప్రభుత్వం జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుంది. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్లు ప్లేట్లు మార్చాలి పెద్ద తలనొప్పిగా మారుతుందని.. కొన్ని లక్షల వాహనాలు ఉంటాయని.. అవన్నీ మార్చాలంటే కష్టం అంటున్నారు. ప్రస్తుతానికి అయితే టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనేది కొందరు అధికారుల మాట.. బయట ప్రచారం జరుగుతున్నట్లు టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీ మార్చుకోవాల్సిన అవసరం లేదు.. మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంది అంటే.. అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారని.. అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. తెలంగాణ ఉద్యమకారులు, మేధావుఉల కూడా ప్రభుత్వ నిర్ణయాలపై సానుకూలంగా స్పందిస్తున్నారు. కేబినెట్ సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న విధానాలు, కేబినెట్‌లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళున్నాం. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని రూపొందిస్తాం. రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందిస్తాం. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అక్షరాలు ఉంటాయి. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే మా నిర్ణయాలు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## మొక్కుబడి ప్రసంగాలతో లాభం లేదు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** ప్రతిసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్రపతి చేసే ప్రసంగం ఒక లాంఛనప్రాయమే అయినా రాష్ట్రపతి ప్రసంగాలకు ఎంతో ప్రామాణికత ఉంటుంది. నిజానికి ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని మాత్రమే రాష్ట్రపతి చదువుతారు. అలాగే రాష్ట్రాల్లో గవర్నర్ ప్రసంగాలు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తయారుచేసిన ప్రసంగ పాఠాలను చదువు తారు. అయితే రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఈ సందర్భంగా ఏదైనా అభ్యంతరాలు చెప్పిన సందర్భం బహు అరుదు. ఆత్మవిమర్శ చేసుకుని ప్రసంగాన్ని రూపొందించి ఉంటే ఇలా జరిగేది కాదు. అనేకానేక సమస్యల ను ప్రస్తావిస్తూ..పరిష్కరించిన వాటి గురించి ప్రసంగంలో ప్రస్తావించి ఉంటే హుందాగా ఉండేది. ప్రతి రాష్ట్రపతి, తన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం మామూలే. కాని, ఇతర రాజకీయ నాయకులు సభలో చేసే ప్రసంగాలు, ఎన్నికల సభల్లో చేసే ప్రసంగాలకు అది భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ గణాంక వివరాలను ప్రస్తావించడం మాత్రమే కాక, దేశ ప్రజలను చైతన్యపరిచే, వారికి ఆత్మస్థయిర్యం కలిగించే, భవిష్యత్ పట్ల ప్రేరణ కలిగించే అనేక అంశాలు ఇందులో చోటుచేసుకుని ఉండాల్సింది. కాని ఏటా రాష్ట్రపతి, గవర్నర్ ప్రసంగాల్లో అలాంటి మార్పులు కానరావడం లేదు. ప్రభుత్వాలు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయిన ప్రజంగాల్లో చెప్పిస్తున్నారు. ఇందుకు రాష్ట్రపతి, గవర్నర్లను తప్పు పట్టాల్సింది లేదు. ఎందుకంటే ఏ ప్రభుత్వం ఉంటే వారు రాసిచ్చిన ప్రసంగం మాత్రమే వారు చదువుతారు. సొంతంగా చేసిన ప్రంగంకాదు కనుక తప్పు పట్టడానికి లేదు. ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ప్రతిపక్షాలు ఎంత నిరసన వ్యక్తం చేసినా పార్లమెంట్‌లో సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అటు ప్రభుత్వ పక్షాన, ఇటు ప్రతిపక్షాల తరఫున సమర్థంగా మాట్లాడే నేతలు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఆర్థిక సర్వేలోనే ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగిపోతున్న విషయాన్ని పట్టించుకోవడం లేదు. దీనిపై చర్చించి ముందుకు సాగే ఆలోచన ఎక్కడా కానరావడం లేదు. ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం, వారు గందరగోళం సృష్టిస్తే నెపం వారిమీదకు నెట్టివేసి తమ ఇష్టారాజ్యంగా బిల్లులను ఆమోదింప చేసుకోవడం ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది.

## వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి 400 సీట్లు

విపక్షాన్ని, దేశాన్ని పతనావస్థకి తీసుకెళ్లారని అన్నారు. దేశానికి బలమైన విపక్షం అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూడండి. ఖర్గే సభ నుంచి వెళ్లిపోయారు. గులాం నబీ ఆజాద్ పార్టీని వదలి వెళ్లారఅని సూటిగా విమర్శించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం రాజకీయాలు చేస్తారు. ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి. వారి తీరుపై దేశ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. దేశంలో ఒక మంచి విపక్షం ఉండాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ పాత్రను పోషించడంలో కాంగ్రెస్ విఫలమైంది. వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతోంది. దానికి మల్లికార్జున ఖర్గే, ఆజాద్ బాధితులయ్యారు అని విమర్శించారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, హోం మంత్రి అమిత్‌షాకు సొంత పార్టీలేమీ లేవని వ్యాఖ్యానించారు. భారతీయుల శక్తి సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని ప్రధాని ఆరోపించారు. ప్రధానిగా నెహ్రూ తన తొలి ప్రసంగంలోనే విదేశీయులతో పోలుస్తూ భారతీయులకు నైపుణ్యం లేదన్నారు. అప్పుడే ఆయన మన శక్తిపై విశ్వాసం వ్యక్తం చేయలేదు. నెమ్మదిగా, సోమరుల్లా పని చేస్తారని అన్నారు. ఇందిరాగాంధీ కూడా నెహ్రూ కంటే తక్కువేమీ కాదు. మనకి ఆత్మన్యూనత ఎక్కువని ఆమె చిన్నచూపు చూశారు. వారిద్దరికీ భారతీయుల శక్తిపై నమ్మకం ఉండేది కాదు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని, 5వ స్థానానికి తీసుకొచ్చాం. నేను మూడోసారి ప్రధాని అయ్యాక దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తా. మేం సాధించిన అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్‌కు వందేళ్లు పడుతుంది. మూడో దఫాలో మేం వికసిత్ భారత్ లక్ష్యాల కోసం పని చేస్తాం అని మోదీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు తథ్యమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కేవలం భాజపాకే 370కి పైగా సీట్లు వస్తాయన్నారు. మూడో విడత పాలనను వెయ్యేళ్ల పాటు గుర్తుంచుకునేలా పాలిస్తామన్నారు. ఇండియా కూటమి అలైన్‌మెంట్ దెబ్బతిందని ఎద్దేవా చేశారు. అందులో ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదన్నారు. అలాంటప్పుడు ఆయా పార్టీలను దేశ ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు భాజపా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే ఎక్కువయ్యాయని గుర్తు చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చండీగడ్ మేయర్ ఎన్నిక

**న్యూఢిల్లీ:** ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని, దాన్ని ఖూనీ చేయడాన్ని అనుమతించబోమని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. బ్యాలెట్ పత్రాలు, వీడియో, ఇతర సామగ్రి సహా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను భద్రపరచాలని పంజాబ్-హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించారు. మేయర్ ఎన్నికలో అక్రమాలు జరిగాయని.. దాన్ని రద్దు చేసి, మళ్లీ పోలింగ్ జరిపించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తరఫు కౌన్సిలర్ తొలుత పంజాబ్- హరియాణా హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించడంతో.. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు చేరారు. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తదుపరి విచారణ చేపట్టేవరకు చండీగఢ్ కార్పొరేషన్ సమావేశాన్ని వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై చండీగఢ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో తగినంత సంఖ్యా బలం(16) లేకపోయినా భాజపా మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్య విజయం సాధించారు. మెజారిటీకి అవసరమైన కౌన్సిలర్ల బలం(20) ఉన్నప్పటికీ ఆప్- కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఎన్నికల అధికారి బ్యాలెట్ పత్రాలపై పెన్నుతో ఏదో రాసి.. వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపించాయి.

## అసలు రండ రేవంత్

నల్లగొండ :హామీలు నెరవేర్చని రేవంత్ అసలు రండ అంటూ మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎదురుదాడిచేశారు. తెలంగాణ తెచ్చిన వీరుడు కెసిఆర్ అన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ వచ్చిందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. 14 ఏళు ఉద్యమాలు చేసి పదవులకు రాజీనామాలు చేసి ఆమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి వేముల అన్నారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలోనే కేసీఆర్ చేసి చూపించారు.మొన్న జరిగిన ఎన్నికల్లో కేవలం 1.8శాతం ఓట్లు మాత్రమే తేడాతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. అసత్య ప్రచారాలతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోకపోవడం వల్ల బీఆర్ఎస్‌కు స్వల్పంగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 50 రోజుల్లోని 14 వేల కోట్ల అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు అప్పులు చేశాడో ప్రజలకు వివరించాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రండ రేవంత్ రెడ్డి అని ఆక్షేపించారు. బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం నీ గురువు చంద్రబాబు వల్లనే కాలేదు. రేవంత్ రెడ్డి నిన్ను ప్రజలే బొంద పెట్టే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగే సంసారం కాదన్నారు. ఇది ఎప్పుడు కూలుతుందో వారికే తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము కూల్చాలని చూడటం లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన కేసీఆర్‌ను రండ అని అంటున్న రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి అమలు చేయలేని రండవి నువ్వే అని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.

# గ్రీవెన్స్ డే అర్జీలను సత్వరం పరిష్కరించాలి

## ఖమ్మం కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి5(నినాదం):** ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యల నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కార స్వభావం కలిగిన భూ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారించారు. ముది గొండ మండలం ఖానాపురం గ్రామంకు చెందిన జాలాది శ్రీను తనకు, సర్వేనెం.11/7లో విస్తీర్ణం 0.30 కుంటలు మిస్సింగ్ సర్వేనెం. వున్నందున దరఖాస్తు చేయగా, దరఖాస్తు దారుడు ఇపిపిబి పొందియున్నందున దరఖాస్తును సోమ వారం ఆమోదించి, తక్షణ పరిష్కారం గావించారు . ఖమ్మం నగరంకు మామిళ్ళగూడెంకు చెందిన ఓగిరాల వెంకటసుబ్బా రావు తనకు కల్లూరు మండలం, ముచ్చవరం రెవెన్యూ గ్రామ పంచాయితీ విశ్వనాధపురంలో సర్వేనెం.291/ఇ/1, 292/ఈ/1 నందు రెండు ఎకరముల వ్యవసాయ భూమికల దని, పడమర వైపున ఉన్నటువంటి డొంకమార్గం ఆక్రమణకు గురయినదని, అట్టి డొంకను సర్వే చేయించి ఆక్రమణలను తొలగించగలరని



సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామ రెవెన్యూలో సర్వేనెం.271/అ/ఆ/1/2 నందు 0.1850 కుంటల భూమి కలదని అట్టి భూమి ప్రక్కనుండి జాతీయ రహదారి వెళు న్నదని, ఆ క్రమంలో తన భూమిని 0.1550 కుంటలుగా తగ్గించినారని అట్టి విస్తీర్ణంను తిరిగి నమోదు చేయించ గలరని సమర్పించిన దరఖాస్తును వేంసూరు తహశీల్దారును తగు చర్య నిమిత్తం ఆదేశించినారు. ఖమ్మం నగరం 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన నిమ్మరబోయిన రాము లమ్మ తన భర్త 2019లో చనిపోయినాడని తాను వితంతు పింఛను కొరకు దరఖాస్తు చేయడం జరిగినదని, ఇప్పటి వరకు తనకు పింఛను మంజూరు కాలేదని వితంతు పింఛను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును, తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. కూసుమంచి మండలం జుజ్జుల్‌రావుపేట గ్రామంకు చెందిన దాట్ల నాగేశ్వరరావు తాను మదిగ కులమునకు చెందిన వికలాంగుడనని, తాను చెప్పుల షాపు కొరకు 2021 సంవత్సరంలో ఎస్సీ కార్పోరేషన్‌లో లోన్‌కు దరఖాస్తు సమర్పించడం జరిగినదని అట్టి లోన్‌ను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును, చింతకాని మండలం తిమ్మినేనిపాలెంకు చెందిన కొమ్ముర‌వి తాను దళితబంధు పథకం క్రింద మొదటి విడతగా గేదల యూని ట్‌ను ఎంచుకోవడం జరిగినదని మంజూరు అయినవని, రెండవ విడతగా గొర్రెల యూనిట్‌ను ఎంచుకోవడం జరిగినదని అది ఇంత వరకు అందలేదని తనకు రెండవ విడతగా గొర్రెలను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఈడి ఎస్సీ కార్పోరేషన్‌ను ఆదేశించినారు. ఖమ్మం నగరం 20 వ డివిజన్‌కు చెందిన పగిడిపల్లి నాగేశ్వరరావు తాను రజకుడినని తనకు ఉచితంగా ఇచ్చిన విద్యుత్ మీటర్‌ను ఆకారణంగా తొలగించడం జరిగిన దని, అట్టి విద్యుత్ మిటరును పునరుద్ధరింప చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్త విద్యుత్ శాఖ ఎస్.ఈ కి సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా గ్రామీణాబి.వృద్ధి అధికారి విద్యాచందన, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
Union Bank of India
A Government of India Undertaking
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, 1వ అంతస్తు, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్

**ఇ-వేలము అమ్మకము ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే లాంఛన ప్రాయముగా స్వాధీనము చేసుకోబడినవి, అవి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) & హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనేందుకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలుపబడినవి.

బ్రాంచ్ పేరు మరియు ఆస్తి

బ్రాంచ్ పేరు: సైదాబాద్ — సంప్రదించవలసిన నెం. 9891694706

రుణగ్రహీత పేరు: తూమటి సుందర్ రావ్-దరఖాస్తుదారు

చెల్లించవలసిన బకాయి మొత్తం: రూ. 31,90,661.25 + భవిష్యత్తు వడ్డీ + ఇతర ఖర్చులు.

ఆస్తి వివరాలు: తెలంగాణ, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ రెవెన్యూ మం॥, బీరంగూడ, NRI శ్రీనివాస్‌నగర్, సర్వే నెం. 832లో ప్లాట్ నెంలు. 33,34,35,36,37,38 & 39లో గల పార్శ్వేది మిడోస్ నందు 4వ అంతస్తులో గల నివాస ఫ్లాట్ నెం. 402, 1107 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) విస్తీర్ణము కలిగిన శ్రీ టి. సుందర్ రావ్ పేరున ఉన్నది. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 403, దక్షిణం: ఫ్లాట్ నెం. 401, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం.

రిజర్వు ధర: రూ. 27,00,000/- — ధరావత్తు: రూ. 2,70,000/-

ఇ-వేలం తేది & సమయం: 27.02.2024న మ. 12.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు (ప్రతి 10 ని॥ల అపరిమిత ఆటో పొడిగింపులతో)

ధరావత్తు దాఖలుకు ఆఖరి తేదీ: 27.02.2024

అమ్మకము యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు https:"www.unionbankofindia.co.in", "www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద 15 రోజుల చట్టబద్ధ అమ్మకపు నోటీసు

పైన తెలిపిన ఆస్తులను పైన తెలిపిన తేదీలలో ఇ-వేలము అమ్మకం నిర్వహణకు సంబంధించి పైన తెలిపిన సదరు రుణము యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద ఇది నోటీసుగా కూడా పరిగణించబడును.

తేది: 05.02.2024, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పారదర్శకంగా ఈవిఎం యంత్రాల

# ఎఫ్‌ఎల్‌సి నిర్వహణ

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి: 5 (నినాదం న్యూస్) :** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఫిబ్రవరి 05 నుంచి 09 వరకు పారదర్శకంగా ఈ.వి.ఎం. యంత్రాలను ఎఫ్.ఎల్.సి(ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అవరణలోని ఈ.వీ.ఎం గోదాం కేంద్రం వద్ద ఈ.వీ.ఎం మిషన్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ .. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 05 నుంచి 9 వరకు ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ 7గురు ఈ.సి.ఐ.ఎల్. ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు వచ్చిన 871 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 509 వి.వి.ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని, ఈ.వి.ఎం ఎఫ్.ఎల్.సి పై 3 రోజుల క్రితం అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. నేటి నుండి ఫిబ్రవరి 09 వరకు వరకు ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7:00 వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ.వి.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ.వీ.ఎం యంత్రాల పై ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత 1000 ఓట్లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్ లో వచ్చిన ఓటు వివరాలు వి.వి పాట్ స్లిప్పుల వివరాలను చెక్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు, ఈ.సి. ఐ.ఎల్.ఇంజనీర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు , ఎలక్షన్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిరి ఫౌండేషన్

# తిరుపతికి అవార్డు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన సిరి ఫౌండేషన్‌కు జెసిఐ ఇంటర్నేషనల్ మంచిర్యాలశాఖ వారు ప్రతిభా అవార్డు అందజేశారు. జిల్లా కేంద్రంలోని సిసిసి నరసయ్య భవన్‌లో జరిగిన ఓప్రత్యేక కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సరిగొమ్ముల తిరుపతికి జెసిఐ ప్రతినిధులు ఈ అవార్డు అందించారు. కొంతకాలంగా సిరి ఫౌండేషన్ ద్వారా అనేక సేవకార్యక్రమాలతోపాటు రక్త దానం, అన్నదానం, విద్య, వైద్య సహాయాలు అందిస్తు న్నారు. ప్రాణాపాయ, నిస్సహాయ స్థితిలో సిరి ఫౌండేషన్ ను సంప్రదించే నిరుపేదలకు, సిరి ఫౌండేషన్ సభ్యుల ద్వారా, దాతల ద్వారా విరాళాలు సేకరించి బాధిత కుటుం బాలకు అందచేస్తున్నారు. సేవే మామార్గం – సేవే మా లక్ష్యం నినాదంతో తమ ఫౌండేషన్ సేవలందిస్తున్నామని తిరుపతి అన్నారు. ఇలాంటి అవార్డులు, గుర్తింపు వల్ల తాము నిస్సహాయులకు మరింత ఉత్సాహంగా సేవలు అందించగలుగుతామన్నారు. కాగా రాష్ట్రస్థాయి జేసీఐ మూడవ ఇన్స్టాలేషన్ సందర్భంగా జిల్లాలోని పలు రంగాల ప్రముఖులకు కూడా అవార్డులు అందజేశారు. అవార్డుతో పాటు మెమొంటోలు, సర్టిఫికెట్లు కూడా అందించి శాలు వాలతో సన్మానించారు.కార్యక్రమంలో మంచిర్యాల ఆర్టీవో , ఎంవిఐ వివేకానంద రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కౌశిక్ వెంకటరమణ, జేసిఐ రాష్ట్ర, జిల్లా కమిటీ ప్రతి నిధులు, జిల్లా చైర్మన్ ఆరుముళ్ళ రాజు, జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి ..

**- రూ.1,15,500 విలువైన 4.6 కేజీల గంజాయి స్వాధీనం**

**- ముగ్గురు నిందితుల అరెస్ట్**

**ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**





**మునగాల,ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని నేషనల్ హైవే 65 ముద్దుల చెరువు స్టేజి వద్ద రెండు ద్విచక్ర వాహనాలపై గంజాయిని రవాణా చేస్తున్న... ముగ్గురు యువకులను ఆదివారం పోలీసులు అరెస్టు చేసి సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మీడియా ముందు హాజరు పరిచి కేసు వివరాలను వెల్లడించారు. రాహుల్ హెగ్డే తెలిపిన వివరాల ప్రకారం..... మునగాల మండల పరిధిలోని నేషనల్ హైవే 65 మొద్దుల చెరువు స్టేజి వద్ద కేసారం గ్రామంలో రైస్ మిల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మెంతబోయిన గణేష్,చివ్వెంల గ్రామానికి చెందిన విద్యార్థి జాకటి కార్తీక్, రావి పహాడ్ గ్రామానికి చెందిన ఎలుగు మహేష్ (గతంలో గంజాయి కేసులో నిందితుడు) లు ముగ్గురు స్నేహితులు. గంజాయి త్రాగాటానికి అలవాటు అయి గత సంవత్సరం కాలం నుండి అక్రమంగా డబ్బులు సంపాదిం చాలనే ఉద్దేశంతో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి రెండు ద్విచక్ర వాహనాలపె TS-29-P-7422,TVS స్కూటి ఇంజన్ నెంబరు CK3FN2803216 4.620 కిలోల గంజాయి 1,15,500 రూపాయల విలువైన గంజాయినీ, అమ్మకం, తాగటానికి అలవాటు పడి ఆంధ్రప్రదేశ్ డొంకరాయి దగ్గరలోని అంబాద గ్రామానికి వెళ్ళి, గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి సూర్యాపేట చుట్టూ ప్రక్కల గంజాయి తాగేవారికి ఎక్కువ ధరకు విక్రయిస్తు లాభం పొందుతున్నా రనీ, ఈ క్రమంలో అజ్ఞాత వ్యక్తుల ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం మునగాల పోలీసులు మొద్దుల చెరువు స్టేజి వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా ఈ ముగ్గురు యువకులు అనుమానాస్ప దంగా కనిపించడంతో సోదా చేయగా గంజాయి లభ్యమైన ట్టు,డొంకరాయి దగ్గరలోని అంబాద గ్రామానికి వెళ్ళి, 4 కేజిల 500 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి సూర్యాపేటకు వచ్చే క్రమములో మామిళ్లగూడెం దగ్గర పోలీస్ చెక్ పోస్ట్ ఉండటం తో కోదాడ మీదుగా సూర్యాపేట వెళ్లుతుండగా నమ్మదగిన సమాచారంతో మునగాల పోలీసులు చాక చక్యముగా మొద్దుల చెరువు బస్సు స్టేజి వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గంజాయిని, మూడు సెల్ ఫోన్లను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసు కొని కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి వినియోగించే వారు, అమ్మే వారు, సరఫరా చేసే వారి పూర్తి సమాచారం ఉన్నదని, అం దరిపై నిఘా ఉంచామని. పట్టుబడ్డ నిందితులు గంజాయిని ఎక్కడ నుండి తెస్తున్నారు. సమావేశంలో DSPప్రకాష్, CI వీరారఘవులు, SI లోకేష్ ఉన్నారు. స్పెషల్‌టాస్క్‌లో సి.ఐ, మునగాల,ఎస్.ఐ లోకేష్,మోతే ఎస్.ఐ.,పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐలు మల్సూర్, నాగేశ్వరరావు, సుదీర్ కుమార్, రవికుమార్, వెంకటేశ్వర్లు, రాం బాబు, పుల్లరావు, బాలు, ఈశ్వర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. మీడియా సమా వేశంలో కోదాడ డిఎస్పి ప్రకాష్, మునగాల సిఐ వీర రాఘవులు మునగాల పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**కాటారం ఫిబ్రవరి 5 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి నా ప్రధాన, ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని బుద్ధారం గ్రామంలో ఈజీఎస్ నిధులతో మూడు కోట్ల సిసి రోడ్డు, డి ఎం ఎఫ్ టి 25 లక్షల నిధులతో షాపింగ్



కాంప్లెక్స్, డి ఎం ఎఫ్ టి నిధులతో 85 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ మరియు డీఎం ఎఫ్.టి నిధులతో 9 లక్షల 90



వేల రూపాయలతో సిసి రోడ్డు జరిగే పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పని చేస్తుంది అని తెలిపారు .

ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, డి ఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అరుంధతి, మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోట మియా, ఎంపిటిసి కాలియా సాగర్ ,గ్రామ మాజీ సర్పంచులు గండ్ర ఆగమరావు, మునుకుంట్ల సంగయ్య, మాజీ ఎంపిపి రామేశ్వరరావు, గణప సముద్రం మత్స్య శాఖ చైర్మన్ మునిగాల రమేష్ నాయకులు ఒద్దుల అశోక్ రెడ్డి చింత రెడ్డి సమ్మిరెడ్డి, తాళ్ల పెల్లి భాస్కరరావు, మాల భద్రయ్య, సుంకరి సుధాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, ఉడుత రవీందర్, దూడపాక దుర్గయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి కార్పొరేట్- మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

**మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటిద్దాం**

**తెలంగాణ సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల చుక్కా రాములు, పాలడుగు భాస్కర్ పిలుపు**



**కాప్రా, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక, కర్షిక, రైతాంగ గ్రామీణ బందును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని ఎపిరాకు మైనింగ్ ఇండియా కంపెనీ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చుక్కారాములు, పాలడుగు భాస్కరు లు పాల్గొన్నారు.వారు మాట్లా డుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేయాలని, ఫిబ్రవరి 16వ తేదీన దేశవాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా లాంటి తదితర సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది. అయినా రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరిం చలేదని, భారత్ వెలిగిపోతోందని, అచ్చా దిన్ ఆయేగా, విశ్వగురు,ఆత్మ నిర్భర భారత్, మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత విధానాలతో ప్రజలను మోసం చేస్తున్నదని, తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని ధరలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారు. నిరుద్యోగము గత 50 సంవత్సరాల కన్నా ఎక్కువగా ఉన్నది శ్రామికుల నిజ వేతనాలు ఇరవై శాతం తగ్గిపోయాయి ప్రపంచంలోనే 125 దేశాలలో ఆకలి సూచికలో భారత్ 11వ స్థానంలో ఉన్నది. మానవాభివృద్ధి సూచికలో 190 దేశాలలో ఇండియా 132వ స్థానంలో ఉన్నది. ప్రపంచ హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారము సంతోషి జీవన సూచి 2023 ప్రకారం 150 దేశాలతో పోలిస్తే మన దేశం 160వ స్థానంలో ఉన్నది. బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలు లాభాలు గరిష్ట సాయికి చేరుకున్నాయి. 2023లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొ రేట్లకు 2 లక్షల 14 వేల కోట్ల రూపాయల రుణాన్ని బ్యాం కుల ద్వారా మాఫీ చేశారు. 2019-2022 మధ్యకాలంలో ఒక శాతంగా ఉన్న బడా కార్పొరేట్ ల ఆదాయము 30 శాతం పెరిగింది. ఇదే సందర్భములో పేదల వాస్తవ ఆదా యము 11% శాతం తగ్గిపోయింది. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నియంత్రించక వాటిపైన 243%పనులు వేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్లకు దార దత్తం చేస్తున్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ పేరు మీద ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు ప్రైవేటు వారికి లీజుకి ఇస్తున్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నారు. 2014 స్వామి నాథన్ కమిషన్ సిఫారసు లను అమలు చేయాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం. కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావా లని అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేసి, రైతులను ఆదుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. వచ్చేఎన్నికలలో కార్పొ రేట్ శక్తులకు మేలు చేసే మోడీ ప్రభుత్వ విధానా లను ఎండగట్టి ప్రజా అనుకూలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవా లని ప్రజలకు కార్మికులకు కర్షకులకు పిలుపుని ఇస్తూ ఇంటిం టికి ఈ వినాశకరమైన విధానాలను ప్రజలకు తెలియజేయా లని లక్ష్యముతో ప్రతి కార్మిక కుటుం బాన్ని కలవాలని సిఐటి యు ముందుకు వెళ్తా ఉన్నది. ఈ విధానాలను ప్రజలకు తెలియజేస్తూ సంతకాల సేకరణలో అధిక సంఖ్యలో పాల్గొని ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక గ్రామీణ బందును విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె చంద్రశేఖర్ చర్లపల్లి అధ్యక్ష కార్యదర్శులు బివి సత్యనారాయణ జి. శ్రీనివాసులు ఏపీరాకు వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ వీరయ్య, శివప్రా ప్రధాన కార్యదర్శి ఎం డి రసూల్, యూనియన్ నాయకులు కోదండ రాముడు, గంప నారాయణ, శివ, డి శ్రీనివాస్, మధుసూదన్, రామన్న,కార్మికులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HONíBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY AT: L-B- NAGAR**

S.O.P. NO, 34 OF 2023

**Between:**
**Master Ankith & others**

**... Petitioners**

AND

LIC of India, and others

....Respondents

To
Al Concerned

Please take notice that in the above matter i.e S.O.P. NO. 34 OF 2023, on the file of Honíble PRINCIPAL SENIOR CIVIL JUDGE RANGA REDDY AT: L.B.NAGAR , the Hon'ble court ordered substitute of service of summons to All concerned. The matter pertains to Succession Certificate. The matter is posted on 26-02-2024 at 10.30 a.m. at the above mentioned Court for your appearance either in person or through an advocate and submit the objections if any without fail. Otherwise, the matter will be decided in your absence.

**(BY ORDER OF THE HONíBLE COURT)**

**M. LINGA MURTHY**
Advocate,
H. NO. 11-8-170/1, pLOT. NO.8,
ROAD.NO.11,
KRANTINAGAR COLONY, BEHIND
BACHPANSCHOOL, SAROORNAGAR,
HYDERABAD-35
.Mobile No. 9849082311

**IN THE COURT OF THE HONíBLE III ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI**

O.S.No. 76 OF 2024

**BETWEEN:**
**Sri. GONTYALA KRISHNA & OTHERS**

....PLAINTIFFS

**AND**

**1. THE TAHSILDAR, Keesara Mandal**
Medchal-Malkajgiri District
**2. ALL CONCERNED**

....DEFENDANT

**PUBLIC NOTICE**

Please take notice that the above mentioned **plaintiffs have filed the abovesuit to declare them as Legal Heirs of Late Smt. Gontyala Tulasamma** against 1) The Tahsildar, Keesara Mandal, Medchal - Malkajgiri District and 2) All Concerned. The above matter is **posted to 26-02-2024** for callingobjection from concern person/s and their written statements if any, hencethe concern person/s if any **are hereby required to appear before theHoníble court on 26-02-2024 at 10.30 A.M. either in person or throughan Advocate,** duly instructed by you concern failing which the matter will bedecided exparte.

**By order of the court**

Sd/-
**B. RATHNAKAR RAO**
ADVOCATE

**IN THE COURT OF THE HON,BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJIGIRI DISTRICT, AT KUSHAIGUDA**

**O.S.No. 62 OF 2024**

**BETWEEN:**
Smt. Kondakalla Mallieswari & 2 others

... Plaintiffs

AND

**The Tahsildar, Keesara & another**

...Defendants

**NOTICE**

To.
D-2) All Concerned,

WHEREAS the above-named plaintiffs filed the above suit against you and another for declaring the plaintiffs as legal heir of late Kondakalla Naresh Kumar, in respect of the

**SCHEDULE PROPERTY**

All that piece and parcel plot No.182, 183, 184, 185 & 190, in Sy.Nos.259 & 260 & 261, admeasuring 460 Sq.yards or 384 Sq.mtrs, situated at Srinagr Colony, Lalanguda, H/o.Rampally Village and Grampanchayat, Keresara Mandal, Medchal-Malkajigiri District,, bounded by:

| | |
|---|---|
| North: | 50í Wide Road |
| South: | 25í Wide Road |
| East: | Plot Nos.189 AND 186 |
| West: | Plot Nos.191 AND 181 |

PLEASE take notice that the suit stands posted to 20.02.2024 for your appearance. If having any objections from anybody, you are required to appear before the Hon%µ%ble Court on 20.02.2024 at 10-30 AM in person or through an Advocate; failing which, the matter will be heard and decided in your absence.

**// BY ORDER OF THE COURT //**

Sd/-
**N. JAGADEESHWAR RAO,**
Advocate,
Off: MIG-II, Block-9,
Flat-9, Baghlingampally,
Hyderabad.
Cell No.9553950066

# సంపాదకీయం

## రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న నేతలు !



మరోమారు ఎన్నికలకు వెళుతున్నాం. ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్త పాలకులు వస్తున్నారు. కానీ పాలనలో మాత్రం మార్పు కానరావడం లేదు. యధారాజా .. తథా ప్రజా అన్నచందంగా కేంద్రం బాటలోనే రాష్ట్రాలు నడుస్తున్నాయి. ఎంత వెనకేసుకుందామా అన్నదే అందిర లక్ష్యం అయ్యింది. రాజ్యాంగ స్ఫూర్తికి విగాతం కలిగేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు ఎన్నికలు వచ్చినా పాలకుల్లో చిత్తశుద్ధి లేని కారణంగా ప్రజల జీవన విధానంలో మార్పులు రావడం లేదు. నిరుద్యోం తీరడం లేదు. నిజానికి భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలందరినీ సమస్కంధులుగా, సమాన వాటాదారులుగా ప్రకటించింది. అయినప్పటికీ ఇంకా ఇన్ని కోట్లమంది ప్రజలు నిస్సహాయులుగా నిరుపేదలుగా మిగిలి పోవడానికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగం లోపమా.. లేక నాయకుల లోపమా అన్నది చర్చించాలి. భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న ప్రతిపాదనలపై రాజకీయా పార్టీల నేతలు చర్చించాలి. ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో గుర్తించాలి. రాజ్యాంగ ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకు మాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులగానే ఉండి పోయారు. విద్య,ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామీని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యంగంలో ఉన్న అంశాలను చర్చించాలి. ఎక్కడ మనం విఫలం అయ్యామో చర్చించాలి.

కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని ప్రజలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. కేవలం కొన్ని చట్టాలను మార్చడం వల్ల లాభం లేదు. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, సమాజాంలో అసవరాలకు అనుగుణంగా..మారిన ప్రపంచగతికి అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులపై చర్చించాల్సి ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే దశ పోవాలి. 130 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి.

అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా తరహాలో రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులపై క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సూచనలు స్వీకరించాలి. ప్రస్తు రాజ్యాంగం మూలాలను విడవకుండా పటిష్ట రాజ్యాంగాన్ని పునర్ రచించుకునేందుకు సిద్దపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. నిరంతరా యంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేకపోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ధి వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది.అందుకు కారణం రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆందోళన చెబుతు న్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. అంబేడ్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టి ఆ మహానుభావుడి స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. దరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగు పడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు.

నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా అనర్థాలు జరిగేవా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం... దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత కొన్నేళ్లు పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం,మద్దతు ధరలు,రైతుల సమస్యలు, కరోనా సమస్యల గురించి చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచనచేయాలి. ఇందుకు గల కారాణాలను చర్చించడంలో తప్పులేదు.

# నాణ్యమైన విద్య అందని ద్రాక్షేనా..!?

- మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయ ఖాళీలు..
- ప్రభుత్వ విద్యలో నిష్ప్రయోజన ప్రయోగాలు, పర్యవేక్షణ కొరత..
- యదేచ్ఛగా విద్యా వ్యాపారం..
- విద్యపై బడ్జెట్ కేటాయింపుల్లో నిర్లక్ష్యం..
- విద్యా సామర్థ్యాలలో వెనకబాటు "అసర్ సర్వే -2023" వెల్లడి..

**భారతదేశంలో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత. దశాబ్దాలు గడిచిపోయినా కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై ఎన్నో నిధులు వెచ్చించినా ఆశించిన స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమవుతున్నాయి. విద్య నుండి ప్రభుత్వం తప్పుకుంటూ ప్రైవేటు పరం చేయడంతో విద్య అంగడిలో సరుకై అందరికీ నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారుతుంది!. మనదేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయనే ఉద్దేశంతో భారత రాజ్యాంగంలో ఉచిత నాణ్యమైన విద్యను ప్రభుత్వాలే అందించాలని చెప్పడం జరిగింది. దానిని విస్మరించి విద్యా వ్యాపారం చేయడం ఎంత మాత్రం క్షేమం కాదు. పాలకుల విధానాలతో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యా హక్కును కోల్పోతున్నది సమాజం. విద్యా హక్కు పరిరక్షణకై సమాజం సామాజిక బాధ్యతతో కేంద్ర, రాష్ట ప్రభుత్వాల విధానాలపై పోరాడాల్సి ఉంది.**

ఇదిలా ఉంటే పాఠశాల విద్యపై జాతీయ పరిశోధన శిక్షణ మండలి (ఎన్ సీ ఈ ఆర్ టీ) ప్రథమ్ సంస్థలు సర్వేలు నిర్వహిస్తూ ఉంటాయి. ఈ నివేదికలు పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకోవడంలో విధానకర్తలకు, విద్యావేత్తలకు తోడ్పడుతాయి. ప్రథమ్ సంస్థ నిర్వహించే వార్షిక విద్యా స్థితి సర్వే ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థుల పఠనాశక్తి, గణిత శాస్త్ర నైపుణ్యాలపై దృష్టి సారిస్తుంది. ఈ సంస్థ ఇటీవల వెలువరించిన నివేదిక దేశంలో పాఠశాల విద్య పై ఆందోళనకరమైన విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లోని 28 జిల్లాల్లో ప్రథమ్ సర్వే నిర్వహించారు. మన రాష్ట్రంలో 17-18 ఏళ్ల వయసున్న గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో 40.10 శాతం మంది చదువు మానేస్తున్నారు. అంటే ఇంటర్ తర్వాత వారు డిగ్రీ ఇతర ఉన్నత విద్యకు వెళ్లడం లేదు. ఇక 14-16 సం. వయసు వారిలో 22.10% మంది అటు పాఠశాలలో గాని, ఇటు కళాశాలలో గాని చేరడం లేదు. చదువుకుంటున్న వారిలోనూ అభ్యసనా సామర్థ్యాలు దారుణంగా ఉన్నాయి. 14-16 సం. వయస్సు వారిలో సైతం రెండో తరగతి పాఠం తప్పులు లేకుండా చదవలేని దుస్థితి ఉన్నట్లు "అసర్ సర్వే 2023" వెల్లడించింది.

లిమన రాష్ట్రంలో సర్వే ముఖ్యంశాలులి.. అత్యధికంగా 9.8% మంది అబ్బాయిలు పోలీస్, 20 శాతం మంది అమ్మాయిలు నర్స్ లు అవుతామని చెప్పారు. దాదాపు 75 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. 91.40 శాతం మంది ఏదో ఒక సామాజిక మాధ్యమాన్ని వినియోగిస్తున్నారు. 14-16 ఏళ్ల వయస్సు వారిలో 42.20% ,17-18 ఏళ్ల వయసు వారిలో 50.30 శాతం మందే రెండవ తరగతి పాఠం సరిగ్గా చదవగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలను సర్వేకు ఎంపిక చేశారు. ఈ గ్రామీణ ప్రాంతాల్లో చదివే 14 నుంచి 18 ఏళ్ల వయస్సు గల 35 వేల మంది విద్యార్థులతో సర్వే నిర్వహించారు. వీరిలో దాదాపు 20 శాతం ప్రాంతీయ భాషల్లో ఉన్న రెండవ తరగతి పాఠ్యపుస్తకాలలోని పదాలు వాక్యాలను చదవలేక పోయారు. ఎన్ సీ ఈ ఆర్ టీ-2017 లో నిర్వహించిన సర్వే సైతం ఇదే విషయాన్ని



తెలియజేసింది. అంటే దీనిని బట్టి ఆరేళ్లలో విద్యా నాణ్యత మెరుగు పడలేదని అర్థమవుతుంది. విద్యార్థుల్లో సగం మంది చిన్నచిన్న భాగహారాలను చేయలేకపోయారు. దాదాపు ఏడు శాతం విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లకుండా పనుల బాట పడుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ప్రాంతీయ భాషల్లో చదవడంలో బాలికలు, గణిత శాస్త్ర పరిజ్ఞానంలో బాలురు మెరుగ్గా ఉన్నారు. తర్వాత కళలు, మానవీయ శాస్త్రాలకు సంబంధించిన కోర్సులను ఎంచుకోవడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం, సైన్స్ కోర్సులలో అమ్మాయిల నమోదు శాతం తక్కువగా ఉంది. విద్యా విషయాల్లో వెనుకబడి ఉన్నా స్మార్ట ఫోన్ వినియోగంలో పిల్లలు చురుగ్గా ఉన్నారు. సర్వేలో పాల్గొన్న విద్యార్థుల్లో సగానికి పైగా స్మార్ట్ఫోన్లు కలిగి ఉన్నారు. విద్యాసంబంధ అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి, బిల్లులు చేయడానికి, బస్సు, రైల్వే టికెట్ బుక్ చేసుకోవడానికి, ఆన్లైన్ వీడియోలు చూడటానికి స్మార్ట్ఫోన్లను వినియోగిస్తున్నట్లు వారు వెల్లడించారు. కోవిడ్ తర్వాత పాఠశాలల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ విద్యలో అంతరాయం తగ్గడమే కాకుండా, పల్లె జీవితాల పై సాంకేతికత గణనీయమైన ప్రభావం చూపుతుంది. కావున గ్రామీణ యువత నూతన సాంకేతికతను నేర్చుకుని వినియోగించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితులను బట్టి పల్లె, పట్టణాల్లో నాణ్యమైన డిజిటల్ పాఠశాల విద్యను అందించడానికి ప్రభుత్వాలు పాటుపడాలి. అలాగే ప్రపంచంలో అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన చైనా, సింగపూర్, అమెరికా, ఫిన్లాండ్ తదితర దేశాల ప్రయోగాత్మకత, పరిశీలన వంటి బోధన పద్ధతులను అమలు చేయాలి. విద్యార్థుల సమగ్ర వికాసానికి, నిర్భయంగా తమ కాళ్ళ మీద నిలబడేలా తీర్చిదిద్దాల్సి ఉంది. పరీక్షల్లో ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగాన్ని పొందాలనే ఏకైక లక్ష్యంతోనే భారత్ లో పిల్లలు చదువులు కొనసాగిస్తున్నారు. కానీ తమ జీవిత లక్ష్యాల సాధనకు అవసరమైన అసలైన జ్ఞానం వారికి అందడం లేదు. విద్యార్థులలో చదువు పట్ల భయం, ఆందోళన తొలగించేలా పాఠశాల విద్యలో సరైన సంస్కరణలు తేవడం తప్పనిసరి. విద్యార్థులు తమ మేధస్సును పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా బోధన, అభ్యసన పద్ధతులు తీర్చిదిద్దాలి. బట్టీ విధానాన్ని తొలగించాలి. కార్పొరేట్ విద్యాసంస్థలు మార్కులే లక్ష్యంగా చేసుకొని బట్టీ విధానాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థులలోని వినూత్నతకు, సృజనాత్మకతకు మంగళం పాడుతున్నారు. ప్రచార పటాటోపమే తప్ప, విద్యార్థి సమగ్ర వికాసానికి విఘాతం కలుగుతుందనే వాస్తవాన్ని ప్రభుత్వాలు, సమాజం గ్రహించడం లేదు. దీనికి తోడు ప్రభుత్వ విద్యలో మౌలిక వసతుల కొరత, పర్యవేక్షణ లోపం, అధిక సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వ విద్యలో గత మూడు దశాబ్దాలుగా క్యు.ఐ.పి, సి.ఎల్.ఎ.పి.ఎస్, ఎల్.ఇ.పి., సి.సి.ఇ,3 ఆర్, తొలిమెట్టు, ఉన్నతి లాంటి నిష్ప్రయోజన ప్రయోగాలను ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను బోధనేతర పనులకు తోడు, బోధనలో స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు.

జనవరి 2018 సంవత్సరం నుండి నీతి (ఎన్ ఐటిఐ)ఆయోగ్ ఆధ్వర్యంలో సస్టైయినబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్-ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్ (ఎస్ ఏ టి హెచ్)ప్రారంభించబడింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేత విద్య, ఆరోగ్య రంగాలను మార్చాలనేది లక్ష్యం. 2023లో వీరు సర్వే ద్వారా గుర్తించిన అంశాలు.. అవి1)దేశంలో 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2) పనిచేస్తున్న టీచర్ల పంపిణీ కూడా సమ పద్ధతిలో లేదు. 3)అన్ని రాష్ట్రాలకు ఆర్థిక భారం భరించే శక్తి లేదు కాబట్టి కేంద్ర సహకారం అందించాలి. 4) దేశవ్యాప్తంగా పాఠశాలల్లో 2 నుండి 5లక్షల మంది ఉపాధ్యాయులకు సరైన శిక్షణ లేదు. 5) గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు ప్రోత్సహం అవసరం. విద్యారంగానికి భారీ బడ్జెట్ తో, మేధావులు, విద్యాభిమానుల సూచనలతో నిర్మాణాత్మకమైన చర్యలు అత్యంత అవసరమని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా మరియు యువ జనాభా కలిగిన దేశంగా భారత్ వర్ధిల్లుతుంది. కావున విద్యార్థులకు(యువశక్తి) సరైన భవిష్యత్తు నిర్మించడంలో అవసరమైన నాణ్యమైన విద్యా నైపుణ్యాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని పురోగమింప చేయడానికి నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే సరైన మార్గం. యువత సామర్థ్యాన్ని అన్లాక్ చేయడం, యువతలో నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలపైనే ఉంది.



**మేకిరి దామోదర్,**
**సామాజిక విశ్లేషకులు, వరంగల్,**
**సెల్ 9573666650**

# ఇట్లు మీ విధేయుడు.. భమిడిపాటి

**ఫిబ్రవరి 6...**
**భమిడిపాటి రామగోపాలం జయంతి**

విజయనగరం జిల్లా పుష్పగిరిలో 1932 ఫిబ్రవరి 6న జన్మించారు. తండ్రి సూర్య నారాయణ ఎలిమెంటరీ స్కూల్ టీచర్. అమ్మ సూరమ్మ. ఇద్దరు తమ్ముళ్లు. ఉద్యోగ రీత్యా తండ్రి వివిధ ఊళ్లు తిరిగారు. విజయ నగరంలో స్థిరపడ్డారు. ఐదో తరగతి వరకు నాన్న ఇంటి దగ్గరే చదువు. అలమండ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో ఆరో తరగతి. 1951లో బీ.ఏ. భాగల్పూర్ యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. (ఇంగ్లిషు), ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఏ. (తెలుగు) చేశారు. విజయనగరం సత్రంలో ఉచిత భోజనం చేస్తూ, పిల్లలకు ట్యూషన్లు చెప్పి డబ్బు సంపాదించి, అది ఇంటికి ఇస్తూ చదువుకున్నారు.

1951లోనే విజయ నగరంలోనే సెన్సస్ ఆఫీసులో చెకర్గా ఉద్యోగ జీవితం మొదలైంది. అప్పటి మద్రాసు సర్వే విభాగంలో గుమస్తాగా, సర్వేయర్గా, హెడ్ సర్వేయర్గా పనిచేశారు. వివిధ ప్రదేశాలు తిరిగారు. 1967లో నర్సరావుపేటలో ఉద్యోగం చేశారు. అప్పటికే రచనా వ్యాసంగంలో ఉండటం, రేడియో స్టేషన్కు వెళుతుండటం వంటి వ్యాపకాల వల్ల తరచూ విజయవాడలో ఉండేవారు.

నిజామాబాద్ జిల్లా బోధన్కు బదిలీ అయ్యారు. కాఫీ అన్నా, ఆంధ్ర పత్రిక పత్రి కన్నా, రేడియో అన్నా ప్రాణం. ఉద్యోగానికి సెలవు పెట్టి బెజవాడ వీధుల్లో తిరుగుతూ నార్ల వెంకటేశ్వరరావు కంటబడ్డాడు. ఆయన అక్కడిక్కడే ఉద్యోగం ఇచ్చి ఆంధ్రజ్యోతిలో ఎడిటర్ పురాణం సుబ్రహ్మణ్యశర్మకు అసిస్టెంట్గా నియమించాడు. 1967 నుంచి 68 వరకు అక్కడ పనిచేశారు. 1985-86 మధ్య మద్రాసు నుంచి వెలువడే ఉదయ భారతి పత్రిక ఎడిటర్గా చేశారు. 1974లో విశాఖ పోర్టులో చేరి, 1990లో ఉద్యోగ విరమణ చేశారు. 1974-78 మధ్య 'ఈనాడు' కల్చరల్ రిపోర్టర్గా పనిచేశాడు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ప్రెస్లకూ కొన్నాళ్లు పనిచేశారు.



భమిడిపాటి చాలా చమత్కారులు. ముక్కుకు సూటి వ్యక్తి. ఆయన కధలు వ్రాసే తొలినాళ్ళలో ఒక పత్రిక ఆయన కధను ప్రచురించి పారితోషికం 3 రూపాయలు ఆయనకు పంపలేదట! వెంటనే ఆయన ఆ పత్రికాఫీసుపై కోర్టుకెళ్ళారు. "రచయిత ఎంతో సమయాన్ని వెచ్చించి బుర్ర చించుకొని మీకు పంపిస్తే, మీరు దాన్ని అచ్చేసి అమ్ముకొని సంపాదించు కొన్నప్పుడు దానిలో ఒక్క మూడు రూపాయలు పారితోషికాన్ని అతనికి పంపలేరా? ఆ వ్యక్తి కొత్త రచయిత అయితే మాత్రం నిర్లక్ష్యం చేస్తారా? " అని కోర్టు తీర్పు యిస్తూ, ఈ కేసుకు చెందిన కోర్టు ఖర్చులు కూడా ఆ పత్రికా కార్యాలయం చేత యిప్పించింది.

78 ఏళ్ళ వయసులో రెండు కాళ్లు వేళ్లూ పడిపోయినా సహాయకులకు మౌఖికంగా చెబుతూ సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ వల్ల రెండు కాళ్లు పని చేయలేదు. 2004 నుంచీ కాలివేళ్లు, చేతి వేళ్లకు తిమ్మిరి. ఇంటా, బయటా చక్రాల కుర్చీలోనే. అయినా సాహితీ వ్యాసంగాన్ని మానలేదు. ఆరు కథా సంపుటాలు, మూడు నవలలు వెలువరించారు. తన ఆత్మకథను "ఆరామ గోపాలమ్" పేరుతో సచిత్రంగా ప్రచురించారు. ప్రముఖ వ్యక్తులు, సంస్థలపై 17 సావనీర్లు రూపొందించారు. మిత్రుడి జ్ఞాపకార్థం నెలకొల్పిన జ్యేష్ఠ లిటరరీ ట్రస్ట్ తరపున అనేక పుస్తకాలు ప్రచురించారు. 'ఇట్లు మీ విధేయుడు'కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గెలుచుకున్నారు.


1980 - నేనెందుకు వ్రాస్తున్నాను? వ్యాస సంపుటికి పులుపుల వెంకట శివయ్య సాహితీ సత్కారం (అత్తలూరి నరసింహారావుతో కలిసి), 1991 - ఇట్లు మీ విధేయుడు గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించాయి.

2010 ఏప్రిల్ 7 న భమిడిపాటి రామగోపాలం (భరాగో) విశాఖ నగరంలో కృష్ణా కళాశాల సమీపంలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు. ఎవరూ ఊహించలేని ఆయన శరీరానికున్న సమస్యలు, మొరాయించే చేతి వేళ్ళు, కదలని కాళ్ళు, కదలికకు సహకరించని శరీరం, చెప్పినమాట వినని గుండె, ఇంకా ఇలా ఎన్నెన్నో సమస్యలు, నిత్య జీవిత పోరాటాలు. ఒక్క మెదడు చురుకుగా పనిచేస్తే చాలు... ఎన్ని రుగ్మతలనయినా జయించవచ్చని నిరూపించి చూపిన ధృఢ చిత్త వ్యక్తి ఆయన. జీవితాన్ని ఎదిరించి, శాసించి, కష్టానికీ, నష్టానికీ లొంగక- తన షరతులమీదే జీవికని నడిపించి- హఠాత్తుగా, ఠీవిగా, గర్వంగా వెళ్ళిపోయిన ఓ "ఉద్యమం" ఆయన. ఎందరికో స్ఫూర్తిని కలిగించున హాస్య రచయిత భమిడిపాటి.

నేను సున్నా నుంచో... మరీ చెప్పాలంటే మైనస్ నాలుగు నుంచో జీవితం మొదలు పెట్టాను. పేదరికం చాలా గొప్పది. అది పని చేసే ఉద్దేశం కలుగ చేస్తుంది. "నేను నా జీవితాన్ని సంపూర్ణంగా జీవించాను. సంతోషంగా బతికాను. బతికినంత కాలం పనిచేస్తూ ఉండటమే నా లక్ష్యం. సాహితీ రంగంలో నాకంటే ఘనులు చాలా మందే ఉన్నారు. కానీ నా ప్రత్యేకత నాకుంది. నాకు భోజనం, దుస్తులు, ధనం మీద ఆసక్తి తక్కువ. అందుకే ఇంత సంతోషంగా ఉండగలుగు తున్నాను. జీవితాన్ని తేలిగ్గా తీసుకోవాలి". భమిడిపాటి పై వాక్యాలు చూస్తే, ఆయన వ్యక్తిత్వం, జీవితంలో సంతృప్తితో బ్రతికిన తీరు స్పష్టం అవుతుంది

**భమిడిపాటి రామగోపాలం (ఫిబ్రవరి 6, 1932 - ఏప్రిల్ 7, 2010)గా తెలుగు రచయిత, పత్రికా సంపాదకులు**

# షట్తిల ఏకాదశి



పుష్యమాస కృష్ణ పక్ష ఏకాదశిని షట్తిల ఏకాదశి అంటారు. తిల అంటే నువ్వులు షట్తిల ఏకాదశి రోజు ఆరు విశిష్ఠ కార్యక్రమాలు నిర్వహించడం శ్రేయస్కరమని శాస్త్రాల్లో పేర్కొన్నట్లు పండితులు చెబుతున్నారు. ఆ రోజు శ్రీమన్నారామణు నికి, పితృదేవతలకు అత్యంత ప్రీతికమైనది. అందువల్ల షట్ తిల ఏకాదశినాడు ఆచరించాల్సిన ఆరు ధర్మ విధులు. షట్తిల ఏకాదశి నాడు నిర్వర్తించాల్సిన ఆరు తిల విధులలో...1) తిలాస్నానం - నువ్వుల నూనె వంటికి రాసుకుని , నువ్వులతో స్నానం చేయాలి నువ్వులు నెత్తిమీద నుండి జాలువారేలా స్నానం చేయాలి. 2) తిల లేపనం స్నానానంతరం నువ్వులను ముద్ద చేసి ఆ పదార్థాన్ని శరీరానికి పట్టించడం, 3) తిల హెూమం - ఇంటిలో తిల హెూమం నిర్వహించాలి. 4) తిలోదకాలు. పితృ దేవతలకు తిలోదకాలు సమర్పించాలి. అంటే నువ్వులు నీళ్లు వదలడం అన్నమాట , నువ్వులు బొటన వేలుకు రాసుకుని ఒక పద్ధతి ప్రకారం నీళ్లతో వదలడం. 5) తిలదానం - నువ్వులు కాని , నువ్వుల నూనె కాని ఒక బ్రాహ్మణునికి దానం ఇవ్వాలి. 6) తిలాన్న భోజనం నువ్వులు కలిపి వండిన భోజనం భుజించడం. అంటే బియ్యం వుడికె సమయంలో నువ్వులు వేస్తే అది తిలాన్నం అవుతుంది).ఆ రోజున తిలలతో నిర్వహించే ఈ ఆరు పనులు పూర్తి చేస్తే శ్రీ మహా విష్ణువుతో పాటుగా పితృ దేవతలు కూడా సంతోషించి శుభప్రదంగా ఆశీర్వదిస్తారు. ఈ నాడు చేసే షట్తిలా కార్యక్రమాలు శ్రీ మహావిష్ణువును ఎంతో తృప్తి పరుస్తాయట. ప్రతీ ఏటా తిలా ఏకాదశిని యధావిధిగా పాటిస్తే ఆ శ్రీమన్నారాయణుడు సంతసించి ఇహలోకంలో సర్వసుఖాలు , మరణానంతరం ఉత్కృష్ట లోకాలు ప్రాప్తింప చేస్తాడు. ప్రకృతికి అనుగుణంగా మన పూర్వీకులు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సంక్రాంతి సందర్భంగా నువ్వుల వాడకాన్ని విధిగా చేశారు. నూల పదార్థాలు మనిషి ఒంట్లో వేడిని పెంచి చలి నుంచి రక్షిస్తాయి. తిలలు (నువ్వులు) శరీరానికి బాగా వేడిని కలిగించే పదార్థం. నువ్వులతో అనేక రకాలైన పిండివంటలు చేస్తారు. ఆహార పదార్థాల్లోనూ వీటి వినియోగం విరివిగా కనిపిస్తుంది. నువ్వులనూనెతో దైవానికి దీపాలను వెలిగించడం ద్వారా గృహంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నువ్వుల నూనెను శరీరానికి గట్టిగా రాసుకుని నలుగు పెట్టుకుని స్నానం చేస్తే దేహ దారుఢ్యం కలుగుతుంది. శరీరానికి కావల్సిన వేడి అందుతుంది. చలికాలంలో ఇది మరింత విశేషం. స్నాన సమయంలో నీళ్లలో నువ్వులు వేసుకునే సంప్రదాయమూ ఉంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# విద్యార్థులు ఇష్టంగా విద్యను అభ్యసించాలి

**• ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ విమానపురి కాలనీలోని "ది మాస్టర్ మైండ్ స్కూల్" రెండవ బ్లాక్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, అజీష్, కుంట వేణు, కస్తూరి బాల్ రాజ్, నార్ల కంటి శ్యామ్, బలరాం, సమ్మయ్య నేత, సిద్ధిక్, నదీమ్ రాయ్, స్కూల్ చైర్మన్ రాజు, డైరెక్టర్లు యాదగిరి, జగత్, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన పార్టీ నేతలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎత్తరి మారయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ కబడ్డీ ఛాంపియన్షిప్ ఫర్ జూనియర్స్ క్రీడా వేడుకకు హాజరైన ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో నిర్వహించిన కాసాని కౌసల్య ముదిరాజ్ మెమోరియల్ 49వ జాతీయ కబడ్డీ ఛాంపియన్షిప్ జూనియర్స్ ముగింపు వేడుకకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందు మాట్లాడుతూ తాము నేర్చుకున్న విద్యను ప్రోత్సహిస్తూ కబడ్డీ అంటే కాసాని, కాసాని అంటే కబడ్డీ అనే విధంగా అత్యున్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న టోర్నీకి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని బాచుపల్లిలో నిర్వహించడం చాలా సంతోషకరమని, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**• ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**కాప్రా, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్)**
తన దృష్టి కి వచ్చిన యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తన గెలుపుకు కృషిచేసిన యాదవులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు సర్వ బాబు యాదవ్, యాదవ కుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా..





**• ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
తనను గెలిపించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేపట్టిన కృతజ్ఞత యాత్ర 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్, మధుసూదన్ రెడ్డి నగర్, ద్వారకా నగర్ కాలనీలలో కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరిష్ తో కలిసి ఎమ్మెల్యే పర్యటిస్తూ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని గుర్తించి మా ప్రజా ప్రతినిధిగా మీరే ఉండాలంటూ ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఈ కృతజ్ఞత యాత్ర చేపడుతున్నానని ఎంత చేసినా కుత్బుల్లాపూర్ ప్రజల రుణం తీర్చుకోలేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సురేందర్ రెడ్డి, నజీర్, వెంకటేష్, అజయ్, రాజు, రమణా రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 25వేల కోట్ల ప్రభుత్వ భూముల కబ్జాలపై విచారణ జరపాలి

**• నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో గత 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన కాలంలో దాదాపు 1300 ఎకరాల ప్రభుత్వ భూమి కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల పరిధిలో స్థానిక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్, నాయకుల ప్రత్యక్ష పరోక్ష సహకారంతో ప్రభుత్వం భూమి కబ్జాలకు గురైందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ జిల్లా అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ కబ్జాల విలువ సుమారు 25 వేల కోట్లు ఉంటుందని, గతంలో ప్రభుత్వ భూములను కాపాడాల్సిన టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులే కబ్జాలకు ప్రత్యక్షంగా, పరో క్షంగా సహకరించడం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం 19 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూముల కబ్జాపై పూర్తి వివరాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గతంలో 8-1-2024 ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్రంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలు/ అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్న తరుణంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో ప్రభుత్వ భూముల కబ్జా విలువ 25 వేల కోట్ల భారీ కుంభకోణం రెవెన్యూ విచారణకు ఆదేశించి, దోషులైన బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, ప్రభుత్వ భూములు ఆక్రమణ /అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, ప్రజా అవసరాలకు ఇవ్వాలనీ సూచించారు. ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరించిన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, హెచ్ఎండిఏ ,విద్యుత్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసి చిన్నచిన్న ప్లాట్లుగా చేసి పేద ప్రజలకు అమ్మిన చోట మోటా బిఆర్ఎస్ నాయకుల/కబ్జాదారులు కొందరు పైన మాత్రమే రౌడీషీట్ ఓపెన్ చేశారు. మిగతా పదిమందిపై కూడా రౌడీషీట్ ఓపెన్ చేసి అరెస్టు చేసి జైలుకు పంపాలని బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మరొకసారి పూర్తి ఆధారాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిజెపి నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ్ రావు, ముఖేష్, జస్వంత్, కౌశిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దెయ్యాలు వేదాలు వల్లించిన మాదిరిగా కేటీఆర్ మాటలు...

**• మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**• అభివృద్ధి ఎవరు చేశారో మల్కాజిగిరిలో ఏ వ్యక్తిని అడిగినా చెప్తారు**



**మల్కాజిగిరి, పిబ్రవరి 5(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ అధికారంలోకి రాక పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నాడని, దెయ్యాలు వేదాలు వల్లించడం మాదిరిగా మాజీ మంత్రి కేటీఆర్ మాటలు ఉన్నాయని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏద్దేవా చేశారు. ఆనంద్ భాగ్ లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు క్యాంపు కార్యాలయంలో సోమవారం మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంచికి డబ్బుకు జరిగిన పోటీలో డబ్బు ప్రలోభం గెలిచింది. అలా అని మంచి చేసిన వ్యక్తిని ఎవరూ మర్చిపోరు. మల్కాజిగిరిలో ఈరోజు ఉన్న పరిస్థితి ఏ విధంగా ఉందో మీ అందరికీ తెలుసన్నారు. ఉద్యమకారుల తో సాధించిన తెలంగాణ ను నేనే సాధించానని గొప్పలు చెప్పుకోవడం వారి పేరుపై గద్దెనెక్కడం తప్ప మీరు చేసింది ఏమీ లేదని, వందల ఎకరాలు ఉన్న వారిని రైతు అనరు భూస్వామి అంటారు. రెండెకరాల్లో ఉన్నవారికి రైతుబంధు ఆల్రెడీ వేసాము. ముఖ్యంగా మైనంపల్లి గురించి మాట్లాడే స్థాయి నీది కాదు. ముందు మీ పార్టీలో ఆయన ఏ స్థాయిలో ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ని ముందుండి నడిపించింది ఎవరు నీకు తెలియదా కేటీఆర్ అని ప్రశ్నించారు. మల్కాజిగిరి లో అభివృద్ధి చేసింది ఎవరంటే మైనంపల్లి అని ప్రతి ఒక్క వ్యక్తి చెప్తారు. అలాంటి వ్యక్తిపై అబండాలు వేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఖబర్దార్ కేటీఆర్ అని హెచ్చరించారు. డబ్బులకు అమ్ముడుపోయిన కార్పొరేటర్ లతో కరప్షన్ చేయిస్తూ డబ్బులు దండుకుంటున్నారని, ప్రజలే అక్రమాలను ఉలికి చూపుతున్నారని, వాటిని మైనంపల్లి పై రుద్దవద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, చంద్ర శేఖర్, జి ఎన్ వి సతిష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడీ సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, సానాది శంకర్, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, యూత్ అధ్యక్షులు చరణ్ జిత్ గౌడ్, బాల రాజ్ యాదవ్, సంతోష్ రాందాస్, సంజయ్, అశోక్ కుమార్, సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంఘీభావం తెలపడం సిగ్గుచేటు

**• ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు నరహరి రెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి,ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** ఆర్టీసీ కార్మికులను బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆత్మహత్యలకు పూరిగొలిపి ఆటో కార్మికులకు మాజీ మంత్రి హరీష్ రావు పటాన్ చేరు లో సంఘీభావం తెలపడం అత్యంత సిగ్గుచేటని ఐఎన్టీయూసీ పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బస్టాండ్ ఎదురుగా పోలీస్ స్టేషన్ ప్రక్కన ఆటో స్టాండ్ వద్ద ఆటో కార్మికులతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి రవాణా కార్మికుల కొరకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో మాట ఇచ్చారని అదే ప్రక్రియలో ప్రభుత్వం వున్నదని తద్వారా కార్మికుల సంక్షేమానికి లాభం జరుగుతుందని అన్నారు. గత నెలలో రవాణా రంగంలో ప్రమాదం లో మృతి చెందిన కార్మికులకు 5 లక్షలు వచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కొరకు సమ్మె చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం అనిచి వేసిందని అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించి ప్రగతి భవనం ముట్టడికి మేమందరం కలిసి పాల్గొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి సాంబయ్య, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు యువరాజ్, ఆఫీస్, అబ్దుల్, అహ్మద్ పాష, రాజు,సంతోష్, ఆటో యూనియన్ నాయకులు మధు, జాంగిర్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటి రాజారావు, నాజర్ల జయంతి సందర్భంగా నివాళులు



**కాప్రా, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ప్రజానాట్యమండలి నిర్మాత గరికపాటి రాజారావు, బుర్రకథ పితామహుడు పద్మశ్రీ షేక్ నాజర్ ల జయంతి సందర్భంగా కమలానగర్ ఎన్ వి భాస్కరరావు భవన్ ప్రాంగణంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో సోమవారం ప్రజానాట్యమండలి నిర్మాత గరికపాటి రాజారావు, బుర్రకథ పితామహుడు పద్మశ్రీ షేక్ నాజర్ ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గౌదుగు యాదగిరిరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ గరికపాటి రాజారావు ప్రజా నాట్యమండలి ఏర్పాటుచేసి ప్రజాకళలను పెంచి పోషించడమే కాకుండా ప్రజా ఉద్యమాలకు జీవకర్రగా నిలిచారని అన్నారు. షేక్ నాజర్ ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొని బుర్రకథను అనేక నాటకాలను అనేక వాయిద్య ప్రక్రియల మీద పట్టు సాధించారని ప్రజలను చైతన్య పరచడంలో వారు ఎంతో కృషి చేశారని తెలిపారు. ప్రముఖ ప్రజాతంత్ర ఉద్యమ నేత జయరాజు ప్రధాన వక్తగా ప్రసంగించారు. షేక్ నాజర్ గారు పింజారి కులంలో జన్మించి అనేక కష్టనష్టాలు పడ్డారని చెప్పారు. ఎంతో కష్టం మీద ఐదో తరగతి వరకు చదవగలిగిన అనేకమంది ప్రోత్సాహంతో కళలలో ఎంతో అభ్యాసం చేసి మంచి పట్టు సాధించారని చెప్పారు. షేక్ నాజర్ ను ఆదుకోవటానికి పోషణ బాధ్యతలు తీసుకోవడానికి ఎవరు ముందుకు రాని పరిస్థితుల్లో కళావంతులు భోగం కులం వారు ఆయన ఆదరించి నాటి శిక్షణ ఇచ్చారని, ఆ తర్వాత కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో సంబంధాలు ఏర్పరచుకొని వారి కనుబంధంగా బుర్రకథలు మాధ్యం ద్వారా ప్రజలను చైతన్య పరచడం అల్లూరి సీతారామరాజు, వీరనారి టాన్య, బెంగాల్ కరువు, బొబ్బిలి యుద్ధం ఇలాంటివి అనేకం ప్రదర్శించి ఎంతో పేరు గడించారని, ప్రజలు చైతన్యం చేస్తున్నందుకు పలుమార్లు జైలుకు వెళ్ళవలసి వచ్చిందని అన్నారు. ఆ తర్వాత కాలంలో అగ్రవర్ణాల ద్వారానే గండ పెండేరాలు, అవార్డులు రివార్డులు పొందారని చివరకు పద్మశ్రీ కూడా పొందారు అని చెప్పారు. నాజర్ మాటలు చెప్పాలంటే ఇవన్నీ ప్రజల ఈలలు చప్పట్ల ముందు దిగదుడుపేనని చెప్పారన్నారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ గరికపాటి రాజారావు ఆయన చేసిన కృషిని చెప్పారు. అంతేకాకుండా సాంస్కృతిక రంగంలో కృషి ద్వారానే సమాజం పురోగమిస్తుందని చైతన్యం చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిబీ చారి, కోమటి రవి, ప్రసాద్ బాబు, కేకే ఉన్నికృష్ణ, శ్రీనివాసరావు, రమణయ్య, వెంకటేశ్వరరావు, గౌసియా, శ్రీనివాస్, రుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల దృష్టికి డివిజన్ సమస్యలు




**మల్కాజిగిరి, పిబ్రవరి 5(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు. ఈ కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగం లో కాంట్రాక్టర్ లకు బిల్లులు లేవంటూ పనులు ఆగిపోవడం, దోమల సమస్యలు, సి ఆర్ ఎం పి తదితర సమస్యల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ అనిల్ రాజ్, చీఫ్ ఎంతోమాలజిస్ట్ దుర్గాప్రసాద్, హార్టికల్చర్ చీఫ్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గాగిల్లాపూర్ 1వ వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీలోని గాగిల్లాపూర్ 1వార్డు జగన్ వెంచర్ లో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మారావు, స్థానిక కౌన్సిలర్ కుంటి అరుణ నాగరాజుతో కలిసి బిఆర్ఎస్ నేత కౌన్సిలర్ షంబీపూర్ కృష్ణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కాలనీలో పర్యటించి కాలనీ సభ్యులు, స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భారత్ కుమార్, సీనియర్ నాయకులు మురళి యాదవ్, ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, నాయకులు మొర అశోక్, లక్ష్మణ, కోటేశ్వర్ రావు, గణేష్, జ్ఞానేశ్వర్, ఏ శ్రీనివాస్ గౌడ్, మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు ప్రజాపంథా నిరసన

● ప్రజాపంథా రాష్ట్ర నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి
● సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్




**కారేపల్లి, ఫిబ్రవరి 05 (నినాదం న్యూస్):** ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్,సి.వై పుల్లయ్య తదితర నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడానికి నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్, డివిజన్ నాయకులు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న మూడు విప్లవ పార్టీలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) గా ఏర్పడుతున్న సందర్భంగా మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరగబోయే యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని గోడ రాతలు రాస్తున్న సందర్భంగా జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకుని పోలీసులు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ఆవుల అశోక్, సి వై పుల్లయ్య, జి అశోక్, తిమ్మిడి హనుమంతరావు, అరుణోదయ గద్దం లక్ష్మణ్ సునావత్ శ్రీను లపై కేసు బనాయించి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిని తక్షణమే ఎలాంటి కేసులు లేకుండా పంపించాలని, లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు బిక్కసాని భాస్కర్, పుల్లకాని సత్తిరెడ్డి, సురపాక అనసూర్య, గుమ్మడి సరోజినీ, తాటి పాపారావు, రావుల నాగేశ్వరరావు, కొయ్యల శీను, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం



**పాలేరు, జనవరి 05(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం లో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వాములు అమ్మవారి మహిమల గురించి పిలిస్తే పలికే తల్లి అని కొనియాడారు, ఈ సంవత్సరం పంట పొలాలు నిండుగా పండాలని దీవించాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాదాలు అందజేస్తూ స్వాములకు బిక్ష (సద్ది ) ఏర్పాటు చేశారు. అమ్మవారును ఊరేగింపు నిర్వహించారు. గురు స్వాములకు సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ సూరిబాబు వీరభద్రం అంజి సూరిబాబు అయ్యప్ప గోపి అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బొమ్మలకొలువు ఏర్పాటు అభినందనీయం



**ఇల్లందు,ఫిబ్రవరి5(నినాదం న్యూస్):** సందేశాత్మకంగా బొమ్మలకోలువు ఏర్పాటు అభినందనీయమని డైరెక్టర్ సతీమని శారద,కళ్యాణి,కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు మధురవాణి, మణుగూరు సేవా అధ్యక్షురాలు సుమ రామచందర్,కొత్తగూడెం కార్పొరేట్ సేవా అధ్యక్షురాలు అంజలి వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం సింగరేణి ఏరియా ఇల్లందు వై సి ఓ ఏ మహిళా క్లబ్ లో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అధ్వర్యంలో బొమ్మల కొలువు కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.అంతరించిపోతున్న మన సాంప్రదాయాన్ని ముందు తరానికి తెలియచేసే విధంగా ఉన్నాయన్నారు.అనంతరం మహిళలు వేసిన రంగువల్లులను అయోధ్య రామమందిరం సెట్టింగ్ లను పరిశీలించి పూజలు చేసారు.మహిళలు ఆటపాటలతో సందడి చేసారు.గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు.మహిళాక్లబ్ సెక్రటరీ మణి,మహిళాక్లబ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని ధిక్కరించకనే సమావేశానికి గైర్హాజరు..

● మున్సిపల్ 23వ వార్డు సిపిఐ కౌన్సిలర్ రవీందర్..



**ఇల్లందు,ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** సిపిఐ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరించకనే అవిశ్వాస సమావేశానికి గైర్హాజరయ్యానని ఇల్లందు మున్సిపాలిటీ 23వ వార్డు సిపిఐ కౌన్సిలర్ స్పష్టం చేశారు.సోమవారం స్థానిక విఠల్ రావు భవన్ లో ఆయన మాట్లాడుతూ..సమావేశానికి వెళ్లకుండా అడ్డుకున్నారని,తన పై పార్టీ పై జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు.సొంత నిర్ణయాలకు తావులేదని పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న అందుకు అనుగుణంగా నడుచుకుంటానని పేర్కొన్నారు.నాలుగేళ్ళ కాలంలో ప్రజా సమస్యల పరిస్కారం కోసం కృషి చేశానని,రాజకీయాలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిస్కారంకోసం పాలకవర్గం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పాలకవర్గంలో ఎవరున్నా ప్రజలపక్షాన కమ్యూనిస్టు పార్టీ స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధిగా గళం విప్పుతానని,భవిష్యత్తులోనూ పార్టీ నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని రవీందర్ స్పష్టం చేశారు.సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

● టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 5 నినాదం న్యూస్:** మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాల అనంతోగు ఆశ్రమ హైస్కూల్లో రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహా సభలవాల్ పోస్టర్స్ టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ ఈనెల 11,12తేదీలలో జరుగు మహాసభలకు ముఖ్య అతిథులు భట్టి విక్రమార్క మల్లుఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ, ఇంధన శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మాత్యులు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్ సమాచారశాఖ మాత్యులు, ధనసరి అనసూర్య సీతక్క మహిళ శిశుసంక్షేమ శాఖ మాత్యులు, ముఖ్య వక్తలు ప్రొపెసర్ జగ్ మోహన్ సింగ్, ప్రొపెసర్ జి. హరగోపాల్ ప్రొపెసర్ బుర్ర రమేష్, గౌరవబుర్రా వెంకటేశం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి దేవసేన కమీషనర్ పాఠశాల విద్యా సంచాలకులు ముఖ్య నాయకులు హాజరుగుచున్నారు, ఉపాధ్యాయులు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఖమ్మంలో జరుగు రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహా సభలను జయప్రదం చేయాలని ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బావుసింగ్, నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు నాగేంద్ర బాబు, లక్ష్మి నారాయణ, బాను చందర్, లక్ష్మన్, లక్ష్మి బాయమ్మ, హైమ వతి, విజయశాంతి, యర్ర య్య, వసంత రావు, భద్రమ్మ, రాధ బాయి, స్వాతి, కొమరం రాంబాబు, కల్తీ వసంత రావు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాపై ఉక్కుపాదం



**పాలేరు, జనవరి 05(నినాదం న్యూస్)**
పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి,నేలకొండపల్లి మండలాల్లో నాటు సారా,బెల్లం, విక్రయించిన వారిపై ఉక్కుపాదం మోపుతామని నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ పోశెట్టి అన్నారు. సోమవారం ఎక్సైజ్ పరిధిలోని కూసుమంచి మండలంలో బికారి తండా, మంగలి తండా, భగత్ వీడు తండా,నేలకొండపల్లి మండలంలోని శంకర్ గిరితండాలో సీఐ పోశెట్టి ఆదేశాల మేరకు ఎస్సై రాధాకృష్ణ తన సిబ్బందితో నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులపై నాలుగు కేసు నమోదు చేశారు. ఎనిమిది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. 200 లీటర్ల బెల్లం పానకంను పారబోశారు. రోజు విడిచి రోజు దాడులు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్చేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధికి పనిచేయాలి

● గ్రామ ప్రజలకు స్వచ్ఛ వాతావరణం కల్పించాలి
● సజావుగా గ్రామ పంచాయతీల పాలన నిర్వహించాలి
● జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధికి పనిచేయాలని,అందుకు పూర్తి అవగాహనతో విధులను,బాధ్యతలను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. 11సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లకు సంబంధించిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ పాలనను సక్రమంగా నిర్వహించే గురుతర బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీలో నిర్వహించాల్సిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిం చాలని, గ్రామ ప్రజలందరిని పరిచయం చేసుకోవాలని,గ్రామసభ నిర్వహించాలని తెలిపారు. ఈనెల 7 నుండి చేపట్టనున్న ప్రత్యేక పారిశుద్య డ్రైవ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇట్టి శానిటేషన్ డ్రైవ్ షెడ్యూల్ ను గ్రామ ప్రజలందరికీ తెలియజేసి , అందరిని భాగస్వాములను చేయాలని కోరారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ తో గ్రామంపై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ , సేగ్రిగేషన్ సరిగ్గా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛ వాతావరణం కల్పించాలని సూచించారు.తాగునీటికి ఇబ్బంది రాకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముందు నుండే సరైన విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. తాగునీటి సరఫరాలోఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో గల ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా అనుమతులు లేని ఎలాంటి నిర్మాణాలు జరగరాదని తెలిపారు. ఆయా విషయాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు.గ్రామంలో ఏఏ పనులు మంజూరయ్యాయి ఆయా పనుల పురోగతిని పరిశీలించి, త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. గ్రామంలోని పాఠశాలల్లో రన్నింగ్ వాటర్ తో మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామ పంచాయతీలో లైబ్రరీ ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించాలని కోరారు. పంచాయితీ కార్యదర్శుల సమన్వయంతో ప్రత్యేక అధికారులు గ్రామాభివృద్ధికి పనిచేయాలని సూచించారు. ఆయా విషయాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిపిఓ సురేష్ మోహన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ గ్రామపంచాయతీ ల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ షెడ్యూల్ మేరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలు, తదితర అంశాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ వివరించారు. ఈనెల 7 నుండి నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిపిఓ, జడ్పీ సీఈవో, సంగారెడ్డి ఆందోల్ డివిజన్ల గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

● బీఆర్ఎస్ శ్రేణుల హెచ్చరిక
● షాపూర్‌నగర్ హోటల్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** సూరారం డివిజన్ షాపూర్ నగర్ సాగర్ హోటల్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ ఎస్ అధినేత కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో ఆరు గ్యారెంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అతివేగంగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ అధినేత కెసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్రా అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, రవికుమార్, ఇస్మాయిల్, అశోక్, శశి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో నీలం మధు



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** పటాన్‌చెరు మండలం నందిగామలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి, బీరప్ప స్వామి కళ్యాణానికి ఎన్ఎమ్ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అందరినీ చల్లగా చూడాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె శ్రీశైలం,రాములు, ఆంజనేయులు, రాజేందర్, నర్సింలు, ఆంజనేయులు, ఈశ్వర్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు,ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముష్టి గింజలను దళారులు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 5 నినాదం న్యూస్:** గిరిజన సహకార సంస్థ నుండి కొనుగోలు చేసే ముష్టి గింజలు గత సంవత్సరం 45 రూపాయల రేటు ఉంది రెండు నెలల క్రితం 70 రూపాయల రేటుగా నిర్ణయించడం జరిగింది వెంటనే ఆ రేటుని గిరిజన సహకార సంస్థ ఉపసంకరించుకుంది మళ్లీ గత సంవత్సరం లాగానే ఐదు రూపాయల లాగానే కొనుగోలు చేయడానికి నిర్ణయం తీసుకున్నది ప్రతి గిరిజనుడు కూడా ముష్టి గింజలను సేకరించి గిరిజన సహకార సంస్థ డిఆర్డిపోవులకి అమ్మ వలసిందిగా డివిజనల్ మేనేజర్ విజయ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు ఎవరైనా దళారులు కొనుగోలు చేసినప్పటికీ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మర్కోడు జిసిసి సేల్స్ మెన్ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు దయచేసి గిరిజనులందరూ కూడా సేకరించిన ముష్టి గింజలను డిఆర్ డిపోలో అమ్మవలెను దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు

## ద్విచక్రవాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు

**పాలేరు, జనవరి 05(నినాదం న్యూస్):**



నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి గ్రామంలో సోమవారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురేదురుగా ఢీ కొన్నాయి స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి చెరువు మాదరం గ్రామానికి చెందిన దరవత్ హరి (55) చెరువు మాధారం నుండి కోదాడ కి వెళ్తున్నాడు అదే సమయం లో పైనంపల్లి కి చెందిన గణిత శ్రీకాంత్ (25), నేలకొండపల్లి వైపు వెళ్తున్నారు. ఇరువురి బైక్‌లు ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు క్షతగాత్రులను ఆటో లో నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

## భూపాల్ రెడ్డి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్ట కుండ ఉండాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ కాలనీలో గల భూపాల్ రెడ్డి కాలనీలో సోమవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను కార్పొరేటర్ గారు పరిశీలించడం జరిగింది. పారిశుధ్య కార్మికులు డ్రైనేజీ నాలాలలో పూడుకున్న వ్యర్థాలను ఆదేశించారు. కాలనీలోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని కార్పొరేటర్ గారు పరిశీలించారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు తప్పక తొలగిస్తామని కార్పొరేటర్ గారు తెలియజేయడం జరిగింది.

## పద్మశ్రీ సోమ్లాల్‌కు అభినందనలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి



**కాప్రా, పిబ్రవరి 5(నినాదం న్యూస్):** హబ్సిగూడకు చెందిన సోమ్లాల్ నాయక్ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించిన సందర్భంగా సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు సోమ్లాల్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఎస్ .టీ .సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, శ్రీ ధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్, ధర్మేందర్ నాయక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, రాజు, కిషన్ నాయక్, బాబు, వాసు నాయక్, రఘు,రాము, రమేష్ నాయక్, మళ్ళ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి..

- వీరారం హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- నూతనంగా నిర్మించిన పార్టీ గద్దెపై జెండా ఆవిష్కరణ
- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్
- మానుకోట ఎంపీగా పోటీ చేస్తున్న ఆదరించండి
- మాజీ ఎంపీ పోరిక బలరాం నాయక్



**డోర్నకల్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన విద్యను బలోపితం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ, విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. మండలంలోని వీరారం ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి పోరికా బలరాం నాయక్ తో కలిసి రూ .13.50 లక్షలతో నిర్మాణం చేపట్టే సైన్స్ ల్యాబ్ ను ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా మొదటిసారిగా గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యేను విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం హై స్కూల్ హెచ్ఎం లక్ష్మి నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువుతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని,చిన్నప్పటినుంచి కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. లేని క్రమంలో గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన గొర్రెలను కాస్తూ చేపలను పట్టుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ స్కూల్లో అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అందుకు ఉపాధ్యాయులు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. హై స్కూల్ కు విలువైన రెండు ఎకరాల స్థలాన్ని అందించిన దాత డాక్టర్ కట్కూరి నరేందర్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్య వైద్యం బలోపేతం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం వేసవి ప్రారంభం అవుతున్నందున సాగునీరు,తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతి చెరువుకు సాగు జనాలు నింపాలన్నారు. సమస్యలుంటే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడే సమస్యను పరిష్కరించుకోవాలని గ్రామస్తులను కోరారు. పాఠశాల ప్రాంగణానికి ఏర్పాటు చేసిన క్రీడా మైదానం బోర్డును తక్షణమే తొలగించి పాఠశాల పేరు పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని కొరివి మండలంలో ఏకలవ్య స్కూల్ ఏర్పాటు తన హయాంలో జరిగిందన్నారు. త్వరలో ఉపాధ్యాయుల నియామకం ఉంటుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ తానే పోటీ చేస్తున్నట్లు ఆదరించాలని తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్మించిన పార్టీ గద్దెపై ఎమ్మెల్యే కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ జెండాలు ఆవిష్కరించారు. అదేవిధంగా గ్రామంలోని ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి,దాత కట్కూరి నరేందర్ రెడ్డి,మండల నాయకులు తాజుద్దీన్,గుగులోతు రవి, బుర్ర నవీన్,జరుపుల విజయ్ నాయక్,గ్రామ నాయకులు బుర్ర యాదగిరి,జెట్టి రాములు, బొల్లం కొమరయ్య,భయ్య మల్సూర్,బుర్ర వెంకన్న,అజ్మీర సూర్య,దాసరి మునేష్,ఏర్పుల లింగయ్య,దుస్స లింగమల్లు,నవీన్,చింతల యాకన్న,కేలోత్ వెంకన్న, సైదులు,బానోత్ హరి సింగ్,బానోత్ రామచంద్రు, అజ్మీర రమేష్,భూక్య మంగీలాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ముదిగిరి సాంబయ్య



**కేసముద్రం, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
రాష్ట్ర ప్రధాన సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి ని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన బెరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి కాముని కుమారస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ గుగులోతు లోక్యా, మాజీ ఎంపీటీసీ ముదిగిరి కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు గుగులోతు చిన్న బిచ్చు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనగిరి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ వార్డ్ సభ్యులను సత్కరించిన బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు వీరు నాయక్



**కేసముద్రం, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం, ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి, మరియు వార్డు సభ్యులను బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్ ఆధ్వర్యంలో ఏస్ ఆర్ లేపాక్షి విద్యాలయంలో ఘనంగా సన్మానించి వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆగే మంజుల వెంకన్న మరియు కోఆప్షన్ నజ్జు గారాలు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముత్యాల శివ కుమార్, నల్లా కిరణ్ కుమార్ మరియు మండల ఉపాధ్యక్షులు రేనికుంట్ల సుధాకర్, ఎండి రఫీ, రుద్ర శ్రీకాంత్, శ్రీను, భీమా నాయక్, వాంకడోత్ రవి, మిట్ట కడుపుల మహేందర్, భానోత్ దేవేందర్, మాజీ వార్డు సభ్యులు లలిత, తదతరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రతి మహిళ సాధికారతను సాధించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
ప్రతి మహిళ సాధికారత సాధించాలని అడిషనల్ కలెక్టర్ ప్రియాంక తెలిపారు. సోమవారం సూర్యాపేట పట్టణం లోని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం ఏర్పాటు చేసిన బ్యూటీషియన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కవిత, రేవతి, వినోద్, తేజస్విని, భవ్య, ఇతరులు పాల్గొన్నారు.

## గాంధీ సంస్థల ఆధ్వర్యంలో సుస్థిర విద్య వ్యవసాయం కోసం కృషి

- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
ట్రినిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆవరణలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి క్యాలెండర్‌ను గాంధీ సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ సంస్థల సేవలు అభినందనీయం అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల ఆధ్వర్యంలో సుస్థిర విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, చేతి వృత్తులు, జీవనోపాధుల కల్పనే లక్ష్యంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్నరాజెందర్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడం జరుగుతుందని ఆ సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, ట్రినిటీ విద్యాలయాల డైరెక్టర్ కె.వి.బి కృష్ణారావు, బొబ్బిళ్ళ మురళి సుర్వి నరసింహ గౌడ్,టి సురేందర్, పోలోజు శ్రీలత బొబ్బిళ్ళ సంధ్య ముట్కులోజు నీరజ , వనం మమత పోలోజు జయశ్రీ, తూర్పునూరి భవాని, ఝాన్సీ రాణి , ప్రసన్న లక్ష్మి, కీర్తన, అనూషణ్, రమాదేవి, అరుణకుమారి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.


## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 42 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రమాదేవి, డి అర్ డి ఓ పురుషోత్తం, డి పి ఓ ఆశాలత,జెడ్ పి సి ఈ ఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా ఎల్తూరి శ్రీనివాస్



**పరకాల, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
బహుజన్ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా పరకాల పట్టణానికి చెందిన ఎల్తూరి శ్రీనివాస్‌ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ తెలంగాణ రాష్ట్ర ఈసీ సమావేశంలో నేషనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై పలు నిర్ణయాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ ముందుకు సాగేందుకు రాబోయే అన్ని రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని వివిధ జిల్లాల రాష్ట్ర కమిటీలో జిల్లా కమిటీలు రాష్ట్ర కమిటీ మార్పులు పదోన్నతులు చేయడం జరిగింది. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ పలువురికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దానిలో భాగంగా హనుమకొండ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుగా పరకాల పట్టణానికి చెందిన ఎల్తూరి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పరకాల నియోజకవర్గ అధ్యక్షులుగా పనిచేస్తున్న ఎల్తూరి శ్రీనివాస్ గత కొద్ది సంవత్సరాలుగా స్వేరో ఇంటర్నేషనల్ స్వేరో పనిచేస్తూ అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఎస్పీలో చేరిన తర్వాత బహుజన సమాజ్ పార్టీలో చేరి గ్రామస్థాయి నుండి అసెంబ్లీ అధ్యక్షులుగా పనిచేస్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఎల్తూరి శ్రీనివాస్ ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఎస్పీ పరకాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి అంజాద్ పాషా పరకాల మండల అధ్యక్షులు పెండెల మహేందర్ నడికొండ మండల అధ్యక్షులు శనిగరపు వెంకటేష్ దామెర మండల అధ్యక్షులు ముత్యాల నరేందర్ ఆత్మకూరు మండలం కన్వీనర్ ఆర్షం మధుసూదన్ సంగెం మండల నాయకులు పరకాల శ్రీకాంత్ గుండేటి మధు దామెర రాజేందర్ గీసుకొండ మండల నాయకులు టీ .శివశంకర్ తదితరుల హర్ష వ్యక్తం చేశారు. బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్ తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద టిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రేవంత్ రెడ్డి పొగరుబోతు తనంతో వీధి రౌడీలా కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని విమర్శించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి ప్రతిపక్ష నాయకుడిని ఎలా గౌరవించాలో తెలియకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేసముద్రం మార్కెట్ చైర్మెన్ పదవిని కేటాయించండి

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ కలిసిన టీడీపీ నేతలు



**కేసముద్రం, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎమ్మెల్యే ఎన్నికల్లో మీ గెలుపుకోసం పూర్తి స్థాయిలో టీడీపీ పార్టీ అధ్వర్యంలో కృషి చేశాము. కేసముద్రం మార్కెట్ ఛైర్మెన్ పదవినీ టీడీపీ నాయకులకు కేటాయించలని కోరుతూ సోమవారము మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య అధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ను కలిసినట్లు కేసముద్రం మండల టీడీపీ అధ్యక్షులు ఎశబోయిన ఎల్లయ్య తెలిపారు. కేసముద్రం మార్కెట్ ఛైర్మెన్ పదవి ఇవ్వని పక్షంలో కేసముద్రం మార్కెట్ వైస్ ఛైర్మన్ పదవీ అయిన ఇవ్వాలనీ కోరినట్లు ఎల్లయ్య పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే మురళీ నాయక్ సానుకూలంగా స్పందించారని ఎల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుగులోట్ రాజు, గ్రామపార్టి అధ్యక్షులు మిట్టగడుపుల మల్లయ్య, సీనియర్ నాయకులు గుడెల్లి ముత్తయ్య, ఇనుగుర్తి మండల పార్టీ కార్యదర్శి కురుమిల్ల కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

- తొర్రూరు డిపో మేనేజర్ విశ్వనాథం

**తొర్రూరు, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**



తొర్రూరు ఆర్టీసీ డిపో నుండి మేడారం జాతర ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రయాణికులు ప్రత్యేక బస్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బి. విశ్వనాథం అన్నారు. సోమవారం స్థానిక డివిజన్ కేంద్రంలోని డిపో మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 18వ తారీకు నుంచి 25 వరకు 186 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను తొర్రూరు డిపో నుండి ఏర్పాటు చేయడం జరిగిందని... మన డిపో నుండి 41 బస్సులు మిగతా 145 బస్సులను ఇతర డిపోల నుండి తీసుకుంటున్నామని తొర్రూరు డిపో పరిధిలో రెండు సెంటర్ల నుండి బస్ సర్వీసులను నడపడం జరుగుతుందని ఒకటి తొర్రూరు సెంటర్ నుండి 156 బస్సులు.. రెండవ సెంటర్ వర్ధన్నపేట నుండి 30 బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేశామని అన్నారు. తొర్రూరు నుండి బస్ చార్జీలు పెద్దలకు 350 రూపాయలు హాఫ్ టికెట్ 200 రూపాయలుగా మరియు రెండవ సెంటర్ వర్ధన్నపేట నుండి పెద్దలకు 300 రూపాయలు హాఫ్ టికెట్ 160 రూపాయలుగా కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేసే ఉచిత బస్సు ప్రయాణం అలాగే కొనసాగుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం అందజేసిన ఏదో ఒక గుర్తింపు కార్డు అనగా ఆధార్ ఓటర్ కార్డు మహిళలు వెంట ఉంచుకొని బస్ కండక్టర్లకు సహకరించాలని అన్నారు. ప్రయాణికులు బస్ కండక్టర్ మరియు డ్రైవర్ లను విసిగించవద్దని ప్రయాణికులను కోరారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, తిరుమల్ రావు, విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్, పద్మావతి ఫ్లెక్సీలకు పాలాభిషేకం

- లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మరమ్మత్తులకు నిధులు మంజూరు
- రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం
- రైతు బాంధవుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటూ నినాదాలు



**కోదాడ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టి ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అనంతగిరి మండల రైతులకు ఆపద్బాంధవుడు అయ్యాడని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ శివారులో గల ఉత్తం పద్మావతి ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తుల నిమిత్తం 5.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడంతో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శాంతినగర్ గ్రామంలో ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి దంపతుల ఇరువురికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... ఆయకట్టు రైతాంగానికి చివరి భూముల వరకు నీళ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు కూడా పూర్తికాకముందే కోట్ల రూపాయల నిధులతో రైతులకు అండగా నిలవడం గర్వించదగ్గ విషయం అన్నారు. కోట్ల రూపాయల నిధులతో ఎత్తిపోతల పథకాన్ని పునర్నిర్మాణం చేసి దానిని పూర్తిస్థాయిలో కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఎత్తిపోతల పథకానికి సంబంధించిన గ్రామాలలో ఒకరిని డైరెక్టర్గా తీసుకుని ప్రాజెక్టును నిరంతరం కాపాడుకుందాం అని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి,వైస్ ఎంపీపీ ధరవత రామ,ఎంపీటీసీ కరిశ అనూష,గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రవి నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,యూత్ అధ్యక్షులు నాగుల్ మీరా,కోదాడ కౌన్సిలర్ ప్రమీల,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరు వినయ్,బుర్రా నరసింహారెడ్డి, డేగ కొండయ్య, వంగవీటి రామారావు,కృష్ణ నాయక్,స్వరూప వెంకటరెడ్డి,ఈదుల కృష్ణయ్య వెంకటరెడ్డి, ధరావత్ సైదులు,మొక్క కాశి గౌడ్,బెల్లంకొండ పరశురాములు,ఖాజాబీ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు కిందపడి వ్యక్తి అత్మహత్య

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ నగరంలోని రైల్వే స్టేషన్ లో రైలు కింద పడి వ్యక్తి అత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం నిజామాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ నెంబర్ 2 ట్రాక్ పైన ఒక గుర్తు తెలియని వ్యక్తి (40) బాసర నుంచి హైద్రాబాద్ వెలుతున్న గూడ్స్ రైలు కింద పడి అత్మహత్యకు పాల్పడ్డారు. అత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతుని వివరాలు తెలిసినచో రైల్వే ఎస్ ఐ సాయిరెడ్డి 8712658591 కు తెలియ చేయగలరని రైల్వే పోలీస్ లు తెలిపారు.

## యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ ఆవిష్కరించిన పరకాల ఏసీపీ కిశోర్ కుమార్



**పరకాల, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ 2024 సంవత్సరం నూతన క్యాలెండర్ ను పరకాల ఏసీపీ. కిశోర్ కుమార్ సోమవారం తన కార్యాలయంలో యాక్ రీజనల్ అధ్యక్షుడు సూర. రాజేందర్ మరియు యాక్ సభ్యులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సమాజంలోని అన్ని రంగాలలో పేరుకుపోయిన అవినీతి భూతాన్ని అంతం చేయడంలో అవిశ్రాంత పోరాటం చేస్తున్న యాక్ టీమ్ ను అభినందిస్తూ , ముఖ్యంగా విద్యార్థులలో అవినీతి రహిత సమాజం కోసం అవగాహనా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. ప్రతీ ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించే విధముగా యాక్ కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వరంగల్ రీజనల్ అధ్యక్షుడు సూర. రాజేందర్ , పరకాల మండల ఉపాధ్యక్షుడు బాసాని. సుమన్ , నడికూడ మండల అధ్యక్షుడు. చేపురి. నాగరాజు, యాక్ జిల్లా కమిటీ సభ్యులు పావుశెట్టి. తరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ లైసెన్సులు

- కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్



**కోదాడ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
కోదాడ నియోజకవర్గంలో కాకుండా జిల్లా వ్యాప్తంగా అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పించేందుకు కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు,టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్,ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు.కోదాడ మండల పరిధిలోని కొత్త అద్లూరు గ్రామంలో 30 మంది గీత కార్మికులకు కొత్త లైసెన్స్ కోసం టాపింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేఎల్ఎన్ హాజరై మాట్లాడుతూ అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మాత్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ శాసనసభ్యురాలు ఎన్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో అందరికీ లైసెన్సులు ఇప్పిస్తామని కెఎల్ఎన్ తెలిపారు.అదేవిధంగా గీత కార్మికులకు ఎక్స్గ్రేషియాను కూడా 10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పెంచబోతున్నట్లు అతి త్వరలో సేఫ్టీ మోకులను కూడా అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ,కానిస్టేబుల్స్ వివిఎన్ రావు,గౌడ సభ్యులు ఎరగాని వెంకటేష్ గౌడ్,ఉసిరికాయల వెంకటేశ్వర్లు,పెదపోలు కొండలు,ఎరగాని నాగ శేషు తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్ల బాలుడి కిడ్నాప్

- ఆదివారం రాత్రి బైక్‌పై ఎత్తుకెళ్లిన అగాంతకులు
- బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ నగరంలో మూడు సంవత్సరాల బాలుడు కిడ్నాప్ గురయ్యాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు వద్ద బాలుడిని గుర్తించిన వ్యక్తులు బైక్‌పై ఎత్తుకొని వెళ్లిపోయారు. బాలుని కుటుంబ సభ్యులు స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. యాచక వృత్తి చేసుకునే కుటుంబానికి చెందిన వారు డిచ్పల్లి రైల్వే స్టేషన్ ప్రాంతాల నుంచి నిజామాబాద్ నగరానికి వలస వచ్చి యాచించి జీవిస్తున్నారు. వారి మూడు సంవత్సరాల కొడుకును నగరంలోని కంటేశ్వర్ కల్లుబట్టి వద్ద తల్లిదండ్రులు కళ్ళు మత్తులో ఉండగా వెంబడించి, కంటేశ్వర్ బైపాస్ వద్ద వారు ఏమారు పాటుగా ఉండగా బాలుడివి బైక్ పై ఎత్తుకెళ్లారు. బైక్ పై వచ్చిన వారి దృశ్యాలు సిసి టివి ఫుటేజ్ లో కనిపించాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి పట్టుకునే పనిలో ఉన్నారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో పిల్లల వరుస కిడ్నాప్ లు కలకలం రేపుతున్నాయి. గత వారం నిజామాబాద్ నగరంలోని మాలపల్లి లో ఏడు సంవత్సరాల మినాజ్ అనే బాలుడిని పొరుగింటి యువకుడు కిడ్నాప్ చేసి మూడు లక్షల విక్రయించిన విషయం తెలిసిందే. భీంగల్ పట్టణంలో ఆర్టీసీ బస్సులో తల్లిదండ్రులతో ఉన్న బాలుడిని కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించగా బాలుడు ఏడవడంతో ఆ వ్యవహారం విఫలం అయిన విషయం తెలిసిందే. ఈ విషయంలో కమ్మరపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది.

# నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

- ప్రజావాణిలో పిర్యాదు చేసిన ఎఐపిఎస్‌యూ జిల్లా కార్యదర్శి జ్వాల

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
తప్పుడు సర్టిఫికెట్లతో అనుమతులు పొందిన నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ ప్రాంతంలో గల నారాయణ పాఠశాల యాజమాన్యం తప్పుడు సర్టిఫికెట్లను సమర్పించి 2023-24 ఈ విద్యా సంవత్సరానికి ఓపెనింగ్ పర్మిషన్ తీసుకుందని ఆరోపించారు. నారాయణ కార్పొరేట్ స్కూల్‌కి సంబంధించి అనుమతులకు ప్రక్రియలు విద్యాశాఖకు వివిధ డిపార్ట్మెంట్ల నుంచి లెటర్లు పెట్టడం జరిగిందని కానీ వారు సమర్పించినటువంటి లెటర్లలో 2022-23లోనే నారాయణకు పర్మిషన్లు ఉన్నట్లు లేఖల్లో ఉందన్నారు. అదేవిధంగా లీజ్ అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ అవకాశం ఉన్నందున నారాయణ స్కూల్ కు అనుమతికి సంబంధించినటువంటి సానిటరీ సర్టిఫికెట్ రావడం శోచనీయమన్నారు. రిజిస్ట్రేషన్ డిడి చూడకుండా ముందుగానే సానిటరీ సర్టిఫికెట్ ఎలా ఇచ్చారని, అదేవిధంగా 2022- 23 అని చెప్పి సర్టిఫికెట్ లో ఉందన్నారు., 2022లో లిబర్టీ స్కూలుకు ప్రస్తుతం నారాయణ స్కూల్ ఉన్న బిల్డింగ్లో పర్మిషన్ ఉందని, ఈ విషయం డిఈవోకు తెలియకుండానే సర్టిఫికెట్లు పరిశీలించి సంతకాలు పెట్టారా అని ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యంగా సానిటరీ సర్టిఫికెట్లు ఎలా ఇచ్చారని అన్నారు. తప్పుడు సర్టిఫికెట్లతో పెట్టిన ఓపెన్ పర్మిషన్ ను తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ జె టి కి సమర్పించాలని ,వెంటనే నారాయణ కార్పొరేట్ స్కూల్ సీజ్ చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామన్నారు. ఆర్జెడిని కూడా త్వరలోనే కలుస్తామని తక్షణమే డిఇఓ స్పందించి వెంటనే ఆర్జెడీకి లెటర్



పెట్టాలని, ఓపెన్ పర్మిషన్ రద్దు చేయించాలని ఓపెన్ పర్మిషన్ తోనే ఇంతగా చెలరేగిపోయి తప్పుడు సర్టిఫికెట్లకు తెచ్చుకున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సాధారణ ప్రసవాలను పెంచాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
కాన్పులలో సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణీ మహిళలకు ప్రసవం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లాలోని వైద్యశాఖ అధికారులతో శాఖ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణీ మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 100 శాతం రిజిస్ట్రేషన్ లో నమోదయ్యి ఉండాలని కలెక్టర్ తెలియజేశారు. క్రింది స్థాయి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి పనితీరును పెంచాలన్నారు. అదేవిధంగా ఓపి పెరగాలని తద్వారా నమూనా సేకరణ పెరుగుతుందన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండాలని లక్ష్యాలు రూపొందించుకొని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కొత్తగూడ, గంగారం వంటి ఏజెన్సీ మండలాలలో తప్పనిసరిగా పర్యటించి పిహెచ్సిల పనితీరును పరిశీలిస్తామన్నారు. టీబీ టెస్టు పెంచాలని, టీబీని తగ్గించేందుకు కృషి చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. సర్వేకల్ క్యాన్సర్ నిరోధించేందుకు మహిళలతో



సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు పని చేసే పది సబ్ సెంటర్లు బయ్యారం, ముల్కనూరు, డోర్నకల్, కంబాలపల్లి, కోమట్లగూడెం, కొత్తగూడ, దంతాలపల్లి, తొర్రూరు, నెల్లికుదురు, మరిపెడ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ వైద్యం పట్ల నిరుపేదల్లో నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష, ఉప వైద్య శాఖ అధికారులు మురళీధర్, డాక్టర్లు బిందు శ్రీ, సుధీర్ రెడ్డి, పిహెచ్సిల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 97 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 97 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీపీఓ జయసుధలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

## సరిహద్దు వాగు సమస్యను పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకున్న జానకంపేట గ్రామస్తులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం జానకంపేట గ్రామస్తులు సోమవారం పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కు తరలివచ్చారు. గత కొన్ని ఏళ్లగా తమ గ్రామమైన జానకంపేట, పచ్చల నడుకుడ మధ్య ఉన్న సరిహద్దు వాగు సమస్య పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామాల మధ్య ఉన్నాయి సమస్య రోజురోజుకు జఠినమవుతుందని, ఈ విషయమై ల్యాండ్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి ఇరు గ్రామాల నడుమ శాంతి చేకూర్చాలని ఆర్మూర్ తాసిల్దార్ కు గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమ గ్రామాల నడుమ శత్రుత్వాన్ని పెంచుతున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా కలెక్టర్ ప్రత్యేక తమ గ్రామాల సరిహద్దు లో ఉన్న వాగు వద్దకు ల్యాండ్ సర్వేయర్లను తప్పించి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పోతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా తొర్రూరు మండలానికి చెందిన ఎండి చాందిని సుల్తానా ఆన్ లైన్ గేముల ద్వారా తన బ్యాంకు ఖాతాలోని డబ్బులు పోయాయని న్యాయం చేసి తిరిగి తనకు డబ్బులను ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణం నందినగర్ కాలనీవాసులు తమ కాలనీలో కొన్ని సంస్థల వారు సెల్ టవర్ నిర్మించుట తలెపెట్టినారని తమ పిల్లల ఆరోగ్యాలను పరిగణలోకి తీసుకుని ఎటువంటి సెల్ టవర్ నిర్మాణం కొరకు పర్మిషన్ ఇవ్వరాదని కోరారు. అనంతారం గ్రామానికి చెందిన గుండ్ల శ్రీధర్ తనకు అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో తన కాలు విరిగి పనులు చేసుకోనుటకు ఇబ్బందిగా ఉన్నదని సదరంలో వైకల్య ధ్రువీకరణ పత్రం



అందజేసి తన కుంటుంబానికి అండగా నిలవాలని కోరారు. కేసముద్రం మండలం ప్రజలు మండలంలోని అర్పణపల్లి గ్రామ శివారులో మన్నికుంట చెరువు కబ్జా చేసి తవ్వకాలు చేస్తున్న సద్గురు స్టోన్ క్రషర్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో (135) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రమాదేవి, సిపిఓ సుబ్బారావు, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సి ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్.ఎల్.సి) జరిపేందుకు ఈ.సీ.ఐ.ఎల్ కు చెందిన 17 మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుంది. ఈ బృందం దాదాపు పది రోజుల పాటు ఇక్కడే ఉండి ఈ.వీ.ఎం ల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించారు. స్థానికంగా గల 2916 బ్యాలెట్ యూనిట్లు, 1752 కంట్రోల్ యూనిట్లు, 2373 వీ.వీ.ప్యాట్ లను నిపుణుల బృందం పరిశీలిస్తుందని ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియ కొనసాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, విజయేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.




## పప్పు కుక్కర్ పేలి చిన్నారులకు గాయాలు

- అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గాయాలు

**కోదాడ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండలం శాంతినగర్ అంగన్వాడి కేంద్రంలో పప్పు కుక్కర్ పేలి చిన్నారులకు గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంగన్వాడి సిబ్బంది పప్పు వండుతుండగా కుక్కర్ హఠాత్తుగా పేలింది. ఈ ఘటనలో చిన్నారులు నీలం అభినవ్, కరిశ తన్సీకి గాయాలయ్యాయి. గాయపడిన చిన్నారులను కోదాడ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన చికిత్సకు హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కుక్కర్ పేలిన సమయంలో సుమారు 15 మంది చిన్నారులు ఉన్నట్లుగా తెలుస్తుంది. గ్రామంలో రెండు అంగన్వాడి కేంద్రాలు ఉండగా అంగన్వాడి-2 కేంద్రంలోని టీచర్ తన వ్యక్తిగత కారణాల వల్ల ఉద్యోగానికి రిజైన్ చేయడంతో, ఆ కేంద్రంలోని చిన్నారులను అంగన్వాడి కేంద్రం-1 కి మెర్జ్ చేశారు. గ్రామ జనాభా ఎక్కువగా ఉన్న కారణంగా అంగన్వాడి కేంద్రాన్ని సైతం అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజల నుండి డిమాండ్ పెరిగింది.



# ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డిఓకు వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులు

- సర్వే నెంబర్ 113,114లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని 113,114 సర్వే నెంబర్లలోని భూమిని కాపాడాలని చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం ఆర్డీవో జగన్నాథ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల విలేకరులు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని 113 ,114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించగా ఇట్టి విషయాన్ని పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి స్థానిక ఆర్డిఓ కి తెలిపామన్నారు. ఆర్డిఓ జగన్నాధ రావు అట్టి భూమిని గతనెల జనవరి 20న సర్వే చేయించి హద్దురాల నాటి బౌండరీలను ఫిక్స్ చేశారన్నారు. కానీ రెండు రోజులు తిరగకముందే గుర్తుతెలియని వ్యక్తులు హద్దురాలను రాత్రి వేళలో కూల్చివేసారని అన్నారు. అట్టి సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక అధికారులకు గతంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అట్టి ప్రభుత్వ భూమికి సరైన రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ప్రజా అవసరాల కోసం, ప్రభుత్వ కార్యకలాపాల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కాపాడాలని తాము నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు. ఇట్టి ప్రభుత్వ కాపాడాలని ఆర్డిఓ కి వినతి పత్రం ఇచ్చినామని అన్నారు. ఇట్టి ప్రభుత్వ భూమిలో ఎంతోకాలంగా



ఎదురు చూస్తున్నా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఆదుకోవాలని ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అధికారంలో లేకున్నా ప్రజాక్షేత్రంలోనే ఉంటాం..

- ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హెూదా వరం
- ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజల పక్షాన పోరాటం
- వంద రోజుల్లో అరు గ్యారేంటీలను ప్రభుత్వం అమలు చేయాలి
- అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది
- బీఆర్ఎస్ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయి
- రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి శత్రువులు గా ఉండొద్దు
- కరీంనగర్ లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరు
- నేను పుట్టింది కరీంనగర్ గడ్డపైనే
- ఎంపీగా గెలిచిన తర్వాత బండి సంజయ్ హైదరాబాద్ లోనే ఉంటున్నారు
- రాజకీయాల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చు
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ప్రజాస్వామ్యంలో ప్రతి పక్ష హెూదా వరమని ప్రతిపక్షంలో ఉంటే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై గళమెత్తే వీలుంటుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో జరుగగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు నిజాలు నమ్మకుండా చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని..వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.పదేళ్ల కాలంలో తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ చేసిన అభివృద్ధి ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేసిందని ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారెడుకాయ చేసి ఆగం చేసిందన్నారు.14 ఏళ్ళ సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా కరీంనగర్ లో ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉన్నానని పేర్కొన్నారు.బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత హైదరాబాద్ కే పరిమితమ య్యాడని..ఐదేళ్లలో బండి సంజయ్ ఐదు కొత్తల నిధులు తేలేదని ఐదేళ్లలో ఎన్ని ఊర్లు తిరిగాడో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు.ఓటమి భయంతోనే బండి సంజయ్



లోకల్..నాన్ లోకల్ ఫీలింగ్ తెస్తున్నాడని నేను కూడా కరీంనగర్ గడ్డపైనే పుట్టినవాడనని పేర్కొన్నారు.రాజకీయాల్లో లోకల్..నాల్ లోకల్ అనేది ఉండదని ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చన్నారు. మరి ప్రధాని నరేంద్రమోడీ ది గుజరాత్ రాష్ట్రం అయితే ఉత్తరప్రదేశ్ లోని వారణాసి నుంచి ఎందుకు పోటీ చేశారని..బీజేపీలో సుమారు 50 మంది వేర్వేరు ప్రాంతాల్లో పోటీ చేసిన వారే ఉన్నారని పేర్కొన్నారు.రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ శత్రువులు గా ఉండొద్దని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పేర్కొన్నారు.

## డ్రోన్ యంత్రంతో పురుగుమందు పిచికారి చేస్తే సమయం, ఖర్చు ఆదా..

- ఏడిఏ సునీత



**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
రైతులు వారి పొలాల మీద డ్రోన్ యంత్రంతో పురుగుమందులు పిచికాలు చేస్తే సమయంతో పాటు ఖర్చు ఆదా అవుతుందని ఏడిఏ సునీత అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన రైతులు రైతుల సమక్షంలో డ్రోన్ యంత్రాన్ని ఏడిఏ సునీత ప్రారంభించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏడిఏ సునీత హాజరయ్యారు. జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఇఫ్కో సంస్థ కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా రైతుల సౌకర్యార్థం డ్రోన్ యంత్రాన్ని తీసుకువచ్చారు. దీన్ని జమ్మికుంట నందు ఆగ్రో రైతు సేవ కేంద్రం వారి తరపున రైతులకు సేవలు ప్రారంభించారు.ఈ సమావేశంలో ఏడిఏ సునీత ఏవో గోవర్ధన్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల రైతులకు ఉపయోగపడేలా నానో యూరియా నానో డిఏపి మరింత రైతు సోదరులకు చేరువ చేసేందుకు జమ్మికుంట ఆగ్రో రైతు సేవ కేంద్రంలో ఈ డ్రోన్ యొక్క సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందని ఈ యొక్క అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ చేసుకోవాలని ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ సూచించారు. ఈ సమావేశంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు, మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజ మల్లు గౌడ్, సీడ్ ఆర్గనైజర్ ఏ మల్లాగౌడ్ మండలంలోనీ వివిధ గ్రామాల ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి



**జగిత్యాల, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
ఆయిల్ ఫామ్ సాగులో యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాగించవచ్చని జగిత్యాల వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంధ్య అన్నారు. జగిత్యాల రూరల్ సోమన్ పల్లి గ్రామా రైతు గొంటి మొగిలి ఆయిల్ పామ్ తోట సాగు చేస్తుండగా, సోమవారం ఏ ఈ ఓ సంధ్య తో పాటు రైతులు సందర్శించి ఆయిల్ పామ్ లో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గొంటి మొగిలి, కోస్నా జగ్గరెడ్డి, నీలం గంగయ్య, మామిడిపెల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఉద్యమ నేత ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సీఎం రేవంత్ రెడ్డి రండ అని మాట్లాడటాన్ని నిరసిస్తూ కరీంనగర్ లో బీఆర్ఎస్వీ నాయకులు సోమవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బేషరతుగా సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన మహాత్ముడిని పట్టుకుని రండ అని మాట్లాడటం సీఎం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన సీఎం రేవంత్ రెడ్డి రండ అని, వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజాలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి రండ అన్నారు.తెలంగాణ కోసం 14 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, కేసీఆర్ కి వెంటనే క్షమాపణలు చెప్పకుంటే ఉద్యమాలు చేసేందుకు కూడా వెనుకాడేది లేదన్నారు.మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు న్ జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, కేంసారం తిరుపతి, ద్యావ మధుసూదన్ రెడ్డి, వేణుయాదవ్, ప్రదీప్, రాజునాయక్, రమేష్, విజేందర్, అనీల్, స్వామి, ప్రశాంత్, సాయికృష్ణ, మహేష్, మల్లికార్జున్, విప్లవ్, సుదర్శన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారుల హాజరు తప్పనిసరి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ జాస్మిన్ భాష

**జగిత్యాల, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
జిల్లా అధికారులు ప్రజావాణి కి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి పలు సమస్యలపై దరఖాస్తదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందిని హాజరవుతున్నట్లు గమనించడం జరిగిందని, ఇకముందు జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు,గృహలక్ష్మి, రెండు పడక గదుల ఇండ్లు కేటాయింపు, పింఛన్ల మంజూరు, తదితర అంశాలపై 46 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే ప్రజావాణిలో జిల్లా కు సంబంధించి ఇప్పటివరకు ఐదు విడతల్లో 90 అర్జీలు వచ్చాయన్నారు. ప్రజావాణి అనంతరం సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మామిడి, పసుపు, నువ్వుల పంటల సాగు ఎక్కువగా ఉన్నందున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల స్థాపనకు ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేయాలని వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమల శాఖల అధికారులను



ఆదేశించారు. జిల్లాలో పండిస్తున్న మామిడి రైతులకు అవగాహన కల్పించి బ్రాండెడ్ మామిడి ఇతర ప్రాంతాలకు ఎక్స్పోర్ట్ చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు అదనపు ఆదాయ మార్గాల క్రింద కూరగాయల సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. రానున్న సమ్మక్క సారలమ్మ జాతరకు జిల్లా నుండి వెళ్ళే భక్తులకు ఆర్టీసి బస్సులను నడిపించాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామీణ వైద్యులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన మాగంటి శ్రీనివాస్ అనే ఆర్ఎంపి వైద్యుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.తోటి గ్రామీణ వైద్యుడు అకస్మాత్తుగా మృతి చెందగా మృతుని కుటుంబానికి జమ్మికుంట గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మృతుని భార్య వనితకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పైడిపల్లి భీమన్న మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యుడు శ్రీనివాస్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని మృతుని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరారు. తమ వంతుగా ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ



సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు, ఆర్ఎంపీ వైద్యులు వేముల అశోక్, ఎండి సలీంపాషా, పర్లపెల్లి బిక్షపతి, దీటి భీమన్న, హరి, సదానందం, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఓటర్ వినియోగంపై మహిళలకు అవగాహన సదస్సు

**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో మహిళలకు మహాసభ ఓటర్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మహిళ సంఘాల సమస్యలపై వారికి వచ్చే రుణాలపై అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండి ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్వాతి,అంగన్ వాడి టీచర్ కవిత, ఆర్పీ షాహిన్,బి ఎల్ఓ లత మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు



**మల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా జనవరి 31వ తేదీతో గ్రామాలను పాలించే పాలకుల గడువు ముగిస్తూ ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొన సాగిస్తున్న తరుణంలో కొత్త దాంరాజ్ పల్లి సర్పంచ్ బద్దం సరిత కమలాకర్, వార్డు సభ్యులను, పాలకవర్గాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు గ్రామ పెద్దలు సర్పంచ్ ను గ్రామ పాలక వర్గాన్ని మెమొంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పలువురు గ్రామస్తులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామాన్ని సర్పంచ్ చాలా అభివృద్ధి చేశారని అన్నారు. వార్డు మెంబర్ కాటిపెల్లి రాజేందర్ మాట్లాడుతూ గ్రామాన్ని వన్నె తెచ్చే విధంగా ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని కొత్త దాంరాజ్ పల్లి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు సేవ చేస్తా అన్నారు. అనంతరం కొత్త దాంరాజ్ పల్లి సర్పంచ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను గెలిపించుకున్న గ్రామ ప్రజలకు పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ అభివృద్ధి కి సహకరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషిచేసిన గ్రామ పాలకవర్గానికి పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాటిపెల్లి సరోజాన ఆధి రెడ్డి, ఉప సర్పంచ్ బట్టు లత గంగాధర్, గడ్డం నవీన్, అంగన్వాడీ ఉపాధ్యాయులు గంగా మనీ, ఏఎన్ఎం సుశీల, ఆశ నవ్య, వివో షైనీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, గ్రామ ప్రజలు, అభిమానులు నాయకులు, పాల్గొన్నారు

## కరాటే చాంపియన్షిప్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు బంగారు పతకాలు



**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
క్రీడలలో కరాటేకు ప్రత్యేకత ఉన్నదని, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన క్రీడగా పిలువబడినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో కరాటేలో బంగారు పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వ క్రీడ అయిన కరాటేలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఆత్మవిశ్వాసం పోరాట పటిమను పెంపొందించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. ఈ క్రమంలో శనివారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాబి. ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఫిట్ ఇండియా లక్ష్యసాధనలో భాగంగా గోజు రోజు కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడి నటువంటి ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి ఓ. వంశవర్ధన్, 8వ తరగతి అండర్ 12 బాలుర విభాగంలో వెపన్లో బంగారు పతకం, కటాలో కాంస పతకం, ప్రణవి గౌతమ్, 3వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో వెపన్లో రజతం కటాలో కాంస్యం సుధీక్ష్య, 7వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో కటాలో రజతం, కుమిటేలో రజత పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే మన ప్రభుత్వ ధ్యేయం

**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
మహిళా సంక్షేమం ప్రభుత్వల బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమంకు కట్టుబడి ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో మెప్మా పరిధిలో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్ ల సమస్యల పరిష్కారంపై ఏర్పాటు చేసిన సమావేశంకు జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ల సంఘం పక్షాన తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీవన్ రెడ్డి కి ఆర్. పీ లు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత, బలోపేతంతోనే కుటుంబం, సమాజం బాగుపడుతుందన్నారు. 2004లో దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు అండగా నిలిచేందుకు పావలా వడ్డీ పథకాన్ని ప్రారంభించి అమలు చేశారన్నారు. 2009-14 మధ్య కాలంలో పావలా వడ్డీ స్థానంలో ఉచిత వడ్డీ కార్యక్రమం అమలు అయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వడ్డీ రాయితీ అమలు చేయకపోగా, అమలు ప్రయత్నం సైతం పెండింగ్ లో ఉండడం దురదృష్టకరం అన్నారు. గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే మరిన్ని పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆర్. పీ లకు గత ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదలయ్యేలా చూడడం తో పాటు, ఏప్రిల్ తర్వాత రిసోర్స్ పర్సన్ లకు రూ.10 వేల గౌరవ వేతనం అందేలా చూస్తమని, ఇదే తరహాలో గ్రామ స్థాయిలో పనిచేసే వి ఓ ఓ ఏ లకు సైతం పదివేల వేతనం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. 2014 కు పూర్వం పీఎఫ్ కలిగిన వారికే బీడీ పెన్షన్ వచ్చిందని, తర్వాత క్రమంలో ప్రకటనలు తప్ప 2018తరవాత కొత్తగా ఒక్క బీడీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. కానీ మన ప్రభుత్వం లో వచ్చే బడ్జెట్ నుండి బీడీ పీఎఫ్ కలిగిన బీడీ కార్మికులు అందరికి పెన్షన్ అందేలా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అలాగే లబ్ది అందని గృహిణి కి సైతం లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో రు.2500 అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో సిలిండర్ ధర రూ.400 లకు ఇస్తే, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అదే సిలిండర్ ధరను రూ.1200 లకు పెంచిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ ల్లో భాగంగా మార్చి నుండి రూ.500 లకే సిలిండర్ అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.




అట్లాగే 200 యూనిట్ల లోబడి విద్యుత్ రాయితీ కింద ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జగిత్యాల పట్టణంలో ఉన్న మెప్మా బిల్డింగ్ ను తిరిగి మెప్మా కే అప్పగించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, జిల్లా మహిళా. కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత తో పాటు జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

### తిప్పతీగ తోపు అంతే..

## రోజు 2 ఆకులు నమిలితే చాలు



ప్రకృతిలో లభించే ప్రతి మొక్కలో ఏదో ఒక ఔషధ గుణం ఉంటుంది. అలాంటి అద్భుతమైన మొక్కల్లో తిప్పతీగ ఒకటి. ఆయుర్వేదం మందుల్లో దీన్ని అధికంగా వాడతారు. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో దీని పాత్ర ఎంతో ఉంది. పట్టణాల్లో ఉండేవారికి దీని గురించి తెలియకపోవచ్చు కానీ.. పల్లెటూర్లలో ఎక్కడ బడితే అక్కడ కనిపిస్తూనే ఉంటుంది. మెరుగైన రోగనిరోధక శక్తి కోసం దీన్ని తీసుకుంటారు. తిప్పతీగ కాండం సహా ఆకు వరకు అనేక అనారోగ్య సమస్యలను పరిష్కరిస్తుంది. ఆరోగ్య సమస్యలు లేకపోయినప్పటికీ.. రోజు రెండు ఆకులను నమిలితే శరీరానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తిప్పతీగతో పౌడర్, కాప్సూల్స్, జ్యూస్, తయారు చేసి అమ్ముతారు. తిప్పతీగ సహజంగా యాంటీ ఆక్సిడెంట్స్‌తో నిండి ఉంటుంది. వ్యాధిని కలిగించే క్రిములతో పోరాడటానికి ఉపకరిస్తుంది. యాంటీ-పైరేటిక్ స్వభావం కలిగి ఉండటం వలన విష జ్వరాలతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లను ఎదుర్కోవడంలో మన శరీరానికి సహాయపడుతుంది. జలుబు, దగ్గు, టాన్సిల్స్ తదితర శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు తిప్పతీగ చూర్ణాన్ని వాడితే ఫలితం ఉంటుంది. మీ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా డయాబెటిస్‌ను అదుపు చేయడంలో తిప్పతీగ మీకు సహాయపడుతుంది. హెపటైటిస్, జ్వరం, ఆస్తమా, గుండె సంబంధిత రోగాలను నయం చేయడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. శ్వాస ఆడకపోవడం, ఛాతీ బిగుతుగా ఉండడం, గురక, దగ్గు, వంటి లక్షణాలను నుంచి తిప్పతీగ స్వాంతన ఇస్తుందితిప్పతీగ కాండం మహిళల్లో బోలు ఎముకల వ్యాధిని తగ్గిస్తుందని యూరోపియన్ మెనోపాజ్, ఆండ్రోపాజ్ సొసైటీ అధికారిక జర్నల్ అయిన మాట్యురిటాస్‌లో ప్రచురితమైన ఒక నివేదిక స్పష్టం చేసింది. మానసిక ఆందోళన, ఒత్తిడితో సతమతం అయ్యేవాళు తిప్పతీగ చూర్ణం రోజూ చాలా మంచిది. తిప్పతీగతో కామెర్లు నయం చేయవచ్చుతిప్పతీగతో మూత్ర సంబంధిత వ్యాధులు నయం అవుతాయి. శస్త్ర చికిత్స చేయించుకున్న వాళ్లు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు తిప్పతీగ వాడితే ప్రమాదం అని అంటారు. అందుకే ఎవరైనా సరే తిప్పతీగ తీసుకునే ముందు ఆయుర్వేద నిపుణులను, వైద్యులను సంప్రదించండి..



# గుండెపోటుకంటే

# కార్డియాక్ అరెస్ట్ ప్రమాదకరం

### ఆకస్మిక మరణం.. దీని లక్షణాలు ఏమిటంటే

ప్రస్తుతం జిమ్‌లో వర్కవుట్ చేస్తూనో, పరిగెడుతూనో.. ఆడుతూ, డ్యాన్స్ చేస్తూ ఇలా రకరకాల సందర్భాల్లో మనుషులు మరణిస్తున్న తరచుగా వింటూనే ఉన్నాం.. పెళ్లిళ్లలో డ్యాన్స్ చేస్తూ పడిపోయి లేదా.. స్టేజ్‌పై పెర్ఫార్మెన్స్ చేస్తున్నప్పుడు.. గ్రౌండ్స్ లో ఆడుతూ కిందపడి మరణిస్తున్న సందర్భాలు కొన్ని కెమెరాలో రికార్డ్ అయి పలు కేసులు వెలుగులోకి వస్తుంటే.. ఎన్నో మరణాలు కెమెరాలో బంధించబడనివి ఉంటున్నాయి.. తరచుగా గుండెపోటు కారణంగా మరణం అని భావిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లోని మరణాలు గుండెపోటు వల్ల కాదు.. కార్డియాక్ అరెస్ట్ వల్ల కూడా కావొచ్చు. వ్యక్తి గుండె అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోయి అక్కడికక్కడే చనిపోతాడు. గుండెపోటుకి.. కార్డియాక్ అరెస్ట్ మధ్య వ్యత్యాసం ఉంది. ఆ తేడా ఏమిటో తెలుసుకుందాం.. చాలామంది గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ రెండిటిని ఒకేలా భావిస్తారు. వాస్తవానికి వీటి మధ్య వ్యత్యాసం ఉంది. గుండెపోటు కంటే గుండె ఆగిపోవడం చాలా ప్రమాదకరం అని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ రెండిటికి తేడా ఎలా తెలుసుకోవాలంటే.. కొలెస్ట్రాల్, హై %ద్బీ% కారణంగా.. గుండెకు రక్తం సరఫరాలో ఇబ్బంది ఏర్పడుతుంది. దీంతో గుండె రక్తాన్ని పొందలేదు. దీంతో పంపింగ్ కోసం గుండె రెట్టింపు సామర్థ్యాన్ని ఉపయోగించాల్సి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో గుండెపోటు వస్తుంది. ఇలాంటి సందర్భంలో తీవ్రమైన ఛాతీ నొప్పి , చేయి తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆసుపత్రికి వెళ్లడానికి వ్యక్తికి సమయం ఉంటుంది.. వెంటనే ఆస్పత్రికి చేరుకొని తగిన చికిత్స తీసుకోవచ్చు. ఇలా ఆ వ్యక్తి జీవితాన్ని కాపాడవచ్చు. అయితే కార్డియాక్ అరెస్ట్ విషయంలో ఇంత సమయం ఉండదు.. గుండె అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోతుంది. వ్యక్తి చనిపోవచ్చు. 80 శాతం కేసుల్లో గుండె ఆగిపోవడం వల్ల గుండెపోటు వస్తుంది. గుండె ఆగిపోయిన సందర్భంలో.. వెంటనే %జూ=% ఇవ్వడం ద్వారా గుండె పని చేసేటట్లు చేయవచ్చు. వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి సమయం ఉంటుంది. అయితే ఆ వ్యక్తికి వెంటనే %జూ=% ఇవ్వకపోతే.. గుండె పని చేయడం ఆగిపోయి వ్యక్తి తక్షణమే మరణిస్తాడు.

.

**కార్డియాక్ అరెస్ట్ లక్షణాలు**

కార్డియాక్ అరెస్ట్ జరగడానికి ముందు.. రోగి గుండె చప్పుడు అకస్మాత్తుగా చాలా వేగంగా మారుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలవుతుంది.

పల్స్, రక్తపోటు ఆగిపోతుంది

రక్తం మెదడుకు, శరీరంలోని ఇతర భాగాలకు చేరదు.

శరీరం అకస్మాత్తుగా చల్లబడటం ప్రారంభమవుతుంది.

అంతేకాదు తన బరువు తానే మోయలేనట్లు బరువును భరించలేక పడిపోతాడు.

గుండె పనితీరు బాగుండేలా చూసేందుకు మార్గాలు

రోజూ ఒక గంట నడవండి.

బరువు పెరగకుండా చూసుకోండి

రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి.

బయటి ఆహారం, జంక్ ఫుడ్ ను దూరంగా పెట్టండి.

తినే ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, తృణధాన్యాలు చేర్చుకోండి

ఒత్తిడిని ఎక్కువగా దరి చేరకుండా ప్రశాంతంగా ఉండండి.

తగినంత నిద్ర పొందండి

## మెదడు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మతిమరుపు పోతుంది!

శరీరంలో అత్యంత కీలకమైన అవయవాల్లో మెదడు కూడా ఒకటి. మెదడు ఆరోగ్యంగా ఉంటేనే.. ఏ పని అయినా చేయగలం. శరీరంలో మిగిలిన భాగాలకు ఎప్పుడు ఏం చేయాలనేది ఆదేశాలు ఇస్తూ ఉంటుంది. మెదడు హెల్దీగా ఉంటేనే ఇతర శరీర భాగాలు కూడా సక్రమంగా పని చేస్తాయి. ఈ మధ్య చాలా మంది మతి మరుపు, అల్జీమర్స్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. ఇలాంటి రాకుండా ఉండాలే.. తీసుకునే ఆహారం, జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. తల్లి గర్భంలో ఉన్నప్పుడే మెదడు కణాల నిర్మాణం అనేది ప్రారంభమవుతుంది. మెదడు కణాలు ఒక్కసారి పుట్టాయంటే మరణించే వరకు అవే కణాలు ఉంటాయి. ఈ కణాలు ఒక్కసారి మరణిస్తే.. మరలా పుట్టడం జరగవు. కాబట్టి ఈ మెదడు కణాలు చనిపోకుండా, వాటిలో ఇన్ ఫ్లామేషన్ రాకుండా చూసుకోవాలి. మెదడు కణాలు కనుక చనిపోతూ ఉంటే చాలా నష్టం జరుగుతుంది. బ్రెయిన్‌లో కొన్ని రకాల హానికర ప్రోటీన్లు రిలీజ్ అయి మెదడు కణాలను నశింపజేస్తూ ఉంటాయి. ఇలాంటి వాటి నుంచి మెదడు కణాలను కాపాడాలంటే..



మిరియాలు చక్కగా పని చేస్తాయి. మిరియాల్లో పెప్పరిన్ ఉంటుంది. ఇది బ్రెయిన్ కణాలను నాశనం చేసే ప్రోటీన్‌ను నశింపజేసి మెదడు ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. మతిమరుపు, డిమెన్షియా వంటికి రాకుండా చూస్తుంది. వంటల్లో కారానికి బదులుగా మిరియాలను వాడటం ఉత్తమం. అలాగే సలాడ్స్, సూప్స్, స్నాక్స్ వంటి వాటిల్లో మిరియాల పొడిని వాడటం వల్ల మెదడు కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. అయితే మరీ ఎక్కువగా కాకుండా మితంగా ఉపయోగించండి.

## కాంగ్రెస్ ఖాతాలోకే(నా)...?

### - నేడు క్యాతనపల్లి మున్సిపాలిటీ అవిశ్వాసం




**(రామకృష్ణాపూర్ నినాదం న్యూస్) :**ఆశ, నిరాశల మధ్య క్యాతనపల్లి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం నేడు జరగనుంది. తామొకటి తలిస్తే దైవమొకటి తలిసిన చందాన బిఆర్ఎస్ కౌన్సిలర్లకి కాంగ్రెస్ షాక్ ఇచ్చింది. బిఆర్ఎస్ కౌన్సిలర్ లను ఆ పార్టీ అగ్రశ్రేణి నాయకులు పట్టించుకోకపోవడం, ఇదే అవకాశం గా కాంగ్రెస్ నాయకులు గట్టి పట్టు పట్టడం వల్ల అనేక మలుపులు తిరిగి చివరికి మునిసిపాలిటీ చేతికి చిక్కే అవకాశం ఎక్కువగా కనబడుతున్నది. అయితే సోమవారం రాత్రి నుండి మంగళవారం విశ్వస తీర్మాణ సమయం వరకు ఏమైనా మహిమలు జరిగితే తప్ప బిఆర్ఎస్ అవిశ్వాసం నెగ్గే పరిస్థితి లేదు. చైర్మన్ వైస్ చైర్మన్ సహా శిబిరంలో ఉన్న వారిని ఎటూ కదలకుండా, ఫోన్ మాట్లాడకుండా, ఎలాంటి సమాచారం అందనీయకుండా కాంగ్రెస్ నాయకులు కాపాడుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో ఉన్న తొమ్మిది మంది కౌన్సిలర్లు నేటి అవిశ్వాస సమయానికి రాకపోతే తీర్మానం వీగిపోయినట్లే అవుతుంది. దీంతో మున్సిపాలిటీ హస్తం ఖాతాలోకి వెళ్ళిపోతుంది. ఇక పదమూడు మంది కౌన్సిలర్ల బలమున్న బిఆర్ఎస్ భవిష్యత్తులో ఏం చేస్తుందో వేచి చూడాలి.

### మీకు ఇలాంటి

## మెసేజ్‌లు వస్తున్నాయా?

అంటే నో యువర్ కస్టమర్ ప్రాసెస్ పేరుతో జరుగుతున్న మోసం గురించి సామాన్య ప్రజలను రిజర్వ్ బ్యాంక్ మరోసారి హెచ్చరించింది. గతంలో కూడా ఆర్బీఐ ఇలాంటి హెచ్చరికలు ఎన్నో జారీ చేసింది. అయితే మోసాలకు సంబంధించిన ఘటనలు నిరంతరం వెలుగులోకి రావడం, జరిగిన నష్టం గురించి సాధారణ ప్రజలు తెలుసుకోకపోవడం వల్ల ఆర్బీఐ కేవైసీ గురించి మరోసారి అలర్ట్ చేసింది.

**మోసం ఎలా జరుగుతుంది?**

కేవైసీని అప్‌డేట్ చేసే పేరుతో మోసగాళ్లు ఫోన్, ఎస్ఎంఎస్ లేదా ఇమెయిల్ ద్వారా సంప్రదిస్తారని రిజర్వ్ బ్యాంక్ తన పత్రికా ప్రకటనలో తెలిపింది. దీని తర్వాత వారు వ్యక్తిగత సమాచారం, ఖాతా సంబంధిత వివరాలను పొందడానికి లేదా ఎవరి ఫోన్ లేదా సిస్టమ్ నుండి ఏదైనా అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇలాంటి మోసాలకు పాల్పడేందుకు వివిధ రకాల లింక్‌లను పంపుతుంటారు. వాటిని క్లిక్ చేసినట్లయితే ఇక అంతే సంగతి. సదరు వ్యక్తికి చెందిన బ్యాంకు వివరాలతో పాటు వ్యక్తిగత వివరాలు కూడా వారికి చేరిపోతాయి. బ్యాంకులు ఎప్పుడు కూడా కస్టమర్ వివరాలు గానీ, లింక్‌లు గానీ పంపదని, ఎవరైనా మీ వివరాలు అడిగినా.. మెసేజ్‌లు పంపినా స్పందించవద్దని ఆర్బీఐ సూచిస్తోంది. ఒక వ్యక్తికి అలాంటి మోసం జరిగితే, వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in కి లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి నివేదించాలని రిజర్వ్ బ్యాంక్ సూచించింది . మీరు మీ ఫిర్యాదును కూడా చేయవచ్చు.

**మోసం జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి?**

KYC అప్‌డేట్‌కు సంబంధించి ఏదైనా అభ్యర్థన ఉంటే మీ బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థను సంప్రదించమని RBI సలహా ఇస్తుంది. మీ బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ సంప్రదింపు నంబర్ లేదా కస్టమర్ కేర్ నంబర్ గురించి సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్ లేదా బ్యాంకు అధికారుల నుంచి మాత్రమే పొందాలి. ఏదైనా సైబర్ మోసం జరిగితే, ఆలస్యం చేయకుండా మీ బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థకు నివేదించండి. KYC" అప్‌డేట్ చేసే పద్ధతులు, ఆప్షన్ల గురించి సమాచారం కోసం బ్యాంక్ శాఖను సంప్రదించండి. మీ కార్డ్ వివరాలు, పిన్ లేదా OTP లేదా ఇతర సమాచారాన్ని ఎవరితోనూ ఎప్పుడూ పంచుకోవద్దు మీ KYC డాక్యుమెంట్ లేదా దాని కాపీని తెలియని వ్యక్తులకు ఇవ్వకండి.

# పర్సనల్ లోన్ కావాలా?

ఇటీవల కాలంలో చాలా మంది పర్సనల్ లోన్లు ఎక్కువగా తీసుకుంటున్నారు. మంచి సిబిల్ స్కోర్ ఉంటే సులువుగా బ్యాంకర్లు ఎలాంటి కొర్రీలు లేకుండా మంజూరు చేస్తుండటంతో అందరూ ఈ లోన్లను వినియోగించుకుంటున్నారు. అవసరం కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో అలా తీసుకుంటున్నారు. అయితే పర్సనల్ లోన్లు తీసుకునే ముందుకు కొన్ని అంశాలను ప్రతి ఒక్కరూ పరిశీలన చేసుకోవాలి. ఇప్పటికే ఉన్న అప్పులు, మీకొస్తున్న రాబడిని మేనేజ్ చేసుకోవడం కుదురుతుందా, ఇతర ఆర్థిక పరమైన అవసరతలను అన్ని చూసుకుంటూ.. ఈ పర్సనల్ లోన్ ఈఎంఐ చెల్లించడానికి ఇబ్బంది లేకుండా ఉంటుందా లేదా అని చూసుకోవాలి. అందుకే సులభంగా వస్తున్నాయి కదా అని పర్సనల్ లోన్లు తీసుకోకూడదు. లోన్ తీసుకునే ముందే కొన్ని ప్రశ్నలను మీకు మీరు వేసుకోవాలి. అలాంటి వాటిపై మీకు అవగాహన కల్పించేందుకే ఈ కథనం.




**ఎంత మొత్తం లోన్ కావాలి?**

పర్సనల్ కోసం వెళ్లే ముందు మీరు మొదటిగా మీకు ఎంత మొత్తం లోన్ కావాలో నిర్ణయించుకోవాలి. మీ అవసరాలను తీర్చుకుంటూనే మీపై ఆర్థికంగా భారం పడకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఇంట్లో నెలంతా గడవాలి కాబట్టి ఆ మేరకు బడ్జెట్ రూపొందించుకోవాలి. మీకు నెలవారీ అవసరమైన ఖర్చులను గుర్తించండి. తగ్గించుకోవచ్చు అనుకున్న వాటిని మీ విచక్షణతో తగ్గించుకోండి. సాధారణ, సక్రమంగా లేని ఖర్చులను మీ ఆదాయంతో సమలేఖనం చేస్తూ జాబితా చేయండి. మీరు మీ మొత్తం నెలవారీ వ్యయాన్ని నిర్ణయించడానికి మీ ఖర్చులను లెక్కించిన తర్వాత, మీ ఆదాయం నుంచి దానిని తీసివేసి మిగులును గుర్తించండి. మీరు మీ ఈఎంఐలకు కేటాయించగల గరిష్ట మొత్తాన్ని గుర్తించండి. ఈ దశలను తీసుకోవడం ద్వారా, మీరు మీ రీపేమెంట్ సామర్థ్యానికి తగిన రుణ మొత్తం తీసుకోవచ్చు.

**లోన్ కోసం ఉత్తమ రీపేమెంట్ వ్యవధి..**

రుణం కోసం సరైన రీపేమెంట్ కాలవ్యవధిని ఎంచుకోవడంలో వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. తక్కువ పదవీకాలాలు సాధారణంగా తక్కువ మొత్తం వడ్డీలకు అందిస్తాయి. త్వరిత చెల్లింపు, దీర్ఘకాలిక పొదుపులను ప్రారంభిస్తాయి. మరోవైపు, సుదీర్ఘ పదవీకాలాలు తక్కువ నెలవారీ చెల్లింపులను అందిస్తాయి. ఆర్థిక బాధ్యతలను సులభతరం చేస్తాయి. చిన్న, దీర్ఘకాల పదవీకాల మధ్య నిర్ణయం ఉద్యోగ స్థిరత్వం, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు, ముందస్తు చెల్లింపుల సంభావ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. మీకు స్థిరమైన ఉద్యోగం, ఊహించిన ఆదాయ వృద్ధి ఉంటే సుదీర్ఘ పదవీకాలాన్ని అనుకూలంగా మార్చవచ్చు. అయితే అనిశ్చిత ఉద్యోగ పరిస్థితులు మీకు ఉండి ఉంటే తక్కువ పదవీకాలానికి అనుకూలంగా ఉండవచ్చు.

**మీ క్రెడిట్ స్కోర్ సరిపోతుందా?**

పర్సనల్ లోన్ తీసుకునే ముందు, మీ ప్రస్తుత క్రెడిట్ స్కోర్ గురించి తెలుసుకోవడం అవసరం. ఈ మూడు అంకెల ప్రాతినిధ్యాన్ని రుణదాతలు మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి ఉపయోగిస్తారు. సానుకూల క్రెడిట్ స్కోర్ మరింత అనుకూలమైన నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లకు దారి తీస్తుంది. అయితే తక్కువ స్కోర్ రుణం కోసం అర్హత పొందడంలో అడ్డంకులను కలిగిస్తుంది. దీని ఫలితంగా అధిక రేట్లు. రుసుములు ఉండవచ్చు.

**రుణదాత నమ్మదగినదేనా..**

సరైన రుణదాతను ఎన్నుకోవడంలో జాగ్రత్త వహించడం చాలా ముఖ్యమైనది. రుణం ఇచ్చే విధానంలో, అనేక మోసపూరిత సంస్థలు రుణగ్రహీతలను దోపిడీ చేయడానికి ప్రయత్నిస్తాయి. అందుకోసం సమగ్ర పరిశోధనను ప్రారంభించండి. రుణం ఇవ్వడానికి అధికారం పొందడానికి రుణదాతలు ఆర్బీఐ నుంచి లైసెన్స్ పొందాలి. ఆర్బీఐ వెబ్సైట్లో ఒక సాధారణ శోధనను అమలు చేయడం అదే విధంగా తనిఖీ చేయడానికి మంచి మార్గం. విశ్వసనీయమైన ఆన్లైన్ లెండింగ్ ప్లాట్ఫామ్లో పారదర్శక కమ్యూనికేషన్ అనేది ప్రాథమిక అంశం. నిబంధనలు, షరతులు, రుసుములతో సహా లోన్ అన్ని అంశాల గురించి స్పష్టంగా, ముందస్తుగా ఉండే రుణ ఎంటిటీని ఎంచుకోండి. తర్వాత, వివిధ రుణదాతలు అందించే వడ్డీ రేట్లు మరియు ఫీజులను సరిపోల్చండి. చట్టబద్ధమైన రుణదాతలు వారి యాప్స్/వెబ్ సైట్లో ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన సంప్రదింపు సమాచారంతో సహా అధికారిక ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను కలిగి ఉంటారు. వాటిని నిర్ధారించుకోండి.

## మహీంద్రా థార్ ఈవీకి పోటీగా.. అదే లుక్‌లో సరికొత్త కారు

**ఫీచర్లు చూస్తే మైండ్ బ్లోయింగ్ అంతే..**

మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ బాగుంది. ఆ డిమాండ్ ను అందిపుచ్చుకునేందుకు కంపెనీలు ఉత్సాహం చూపుతున్నాయి. దిగ్గజ సంస్థలతో పాటు పలు స్టార్టప్ లు కూడా కొత్త ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. ఇదే క్రమంలో సీజెక్ స్టార్టప్ కు చెందిన ఎండబ్ల్యూ మోటార్స్ సరికొత్త ఎలక్ట్రిక్ కారును తీసుకొచ్చింది. ఎస్‌యూవీ వేరియంట్‌గా ఫోర్స్ గుర్ఖా? మోడల్లో ఇది తయారైంది. ఈ ఎస్‌యూవీ స్పార్టన్ 2.0. ఇది చూడటానికి మహీంద్రా థార్ కారును పోలీ ఉంది. అలాగే జిమ్నీ మూడు డోర్ల కారుకు కూడా దగ్గరగా ఉంది. ఈ స్పార్టన్ 2.0 కారు సింగిల్ చార్జ్ పై 240కిలోమీటర్లు ప్రయాణించగలుగుతుందని కంపెనీ ప్రకటించుకుంది.

ఈ కొత్త కారు లో బాడీ షెల్, ల్యాడర్ ఫ్రేమ్ చాసిస్, సస్పెన్షన్, గేర్, ఇంటీరియర్ అంశాలన్నీ ఫోర్స్ మోటార్స్ అందించింది. బ్యాటరీ చైనా నుంచి తీసుకున్నారు. ఇతర విడి భాగాలు ఎండబ్ల్యూ సొంతంగా తయారు చేసింది. ఈ కారు తయారు చేసే ముందు స్పార్టన్ పాత వినియోగదారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని కొత్త స్పార్టన్ 2.0ను తమ ఇంజినీర్లు తయారు చేసినట్లు ఎండబ్ల్యూ ప్రకటించింది.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్ నాంపల్లి బ్రాంచ్ శాఖ ప్రారంభం



**హైదరాబాద్:** నాంపల్లి స్టేషన్ రోడ్‌లో గల పంజాబ్ నేషనల్ బ్యాంక్ నాంపల్లి బ్రాంచ్ (డి. నెం. 012910) కస్టమర్ల సౌకర్యార్థం అబిడ్స్ ప్రాతం చిరాగ్ అలీ లేన్ లోని కొత్త ప్రాంగణానికి ఈ రోజు మార్చబడింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ నూతన ప్రాంగణంలో ఈ శాఖను ప్రారంభించారు. బ్యాంకు సర్కిల్ హెడ్ ఎన్‌విఎస్‌పి రెడ్డి, నాంపల్లి బ్రాంచ్ మేనేజర్ మయూర్ గందంవార్, బ్యాంక్ యొక్క ఇతర సీనియర్ అధికారులు, ప్రస్తుత కస్టమర్‌లు మరియు కొత్త కస్టమర్ల సమక్షంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. బ్యాంకు జోనల్ హెడ్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ కస్టమర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మంచి వ్యాపార లావాదేవీలను నిర్వహించడంలో వారి మద్దతును కొనసాగించాలని అభ్యర్థించారు. ఫిక్స్ డిపాజిట్లు/రికరింగ్ డిపాజిట్లు కొరకు నూతన ఖాతాలు తెరవడం, యుపిఐ ద్వారా నిధుల బదిలీ, స్కాన్ మరియు పే, ప్రీ అప్రూవ్డ్ పర్సనల్ లోన్ మొదలైన అనేక సేవలను పొందేందుకు ఒకే పాయింట్ అయిన తమ బ్యాంక్ యొక్క ఫ్లాగ్‌షిప్ యాప్ "పి.ఎన్.బీ. వన్" ద్వారా ఆన్‌లైన్ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని ఆయన వినియోగదారులకు సూచించారు. ఈ సందర్భంగా, వివిధ రుణగ్రహీతలకు రూ. 2.20 కోట్ల మేరకు రిటైల్ రుణాల మంజూరులు అందజేయబడ్డాయి. కార్యక్రమానికి హాజరైన ఖాతాదారులు బ్యాంక్ మరియు బ్రాంచ్ సిబ్బంది సేవలను కొనియాడారు. నూతన ప్రాంగణంలో బ్రాంచ్ యొక్క ప్రస్తుత వ్యాపారం రెట్టింపు కావాలని, కొత్త శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమానికి హాజరైన కస్టమర్‌లు తమ ప్రస్తుత ఖాతాల నిర్వహణను అంచనా వేసి, తమ సౌకర్యార్థం ప్రస్తుత బ్యాంక్ శాఖను చాలా సమీపంలోని ప్రదేశానికి మార్చినందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఓలా, ఉబెర్‌లో ఫిక్స్‌డ్ ఛార్జీలు

### ఆ ప్రభుత్వం కీలక నిర్ణయం

క్యాబ్ సర్వీస్ ఛార్జీలు మారుతున్నాయి. సిటీలో నడిచే ట్యాక్సీలపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో క్యాబ్ సర్వీసుల ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఓలా, ఉబర్ వంటి అగ్రిగేటర్ల కింద నడిచే సిటీ ట్యాక్సీలు, వాహనాల ఛార్జీలను ప్రభుత్వం పెంచింది. వాహనాల ధర (క్యాబ్ ఫేర్ ఫిక్స్ డ్) ఆధారంగా నిర్ణయించిన ఈ ఛార్జీలను కర్ణాటక రవాణా శాఖ మూడు భాగాలుగా విభజించింది. కొత్త టాక్సీ ఛార్జీలపై అదనపు ఛార్జీలు ఉంటాయి. మీరు రాత్రి సమయంలో ప్రయాణం చేస్తే, అదనపు ఛార్జీలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. అంటే పగటిపూట కంటే రాత్రి ప్రయాణానికి ఎక్కువ ఛార్జీలు చెల్లించవలసి ఉంటుంది.

# నాగండ్లకు జేసిఐ విశిష్ట ప్రతిభా అవార్డు

- రవికుమార్‌కు కృష్ణవేణి వికాస్ అధ్యాపక, విద్యార్థుల ఘన సన్మానం





గోదావరిఖని ఫిబ్రవరి 05 (నినాదం న్యూస్): ఆదివారం జరిగిన జెసిఐ స్వచ్ఛంద సంస్థ జెసిఐ థర్డ్ ఇన్నొవేషన్ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలలో వారు చేసిన సేవలకు గాను వారిని విశిష్ట ప్రతిభ అవార్డులతో సత్కరించడం జరిగింది. వారిలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ విశిష్ట విద్యారత్న అవార్డు ను అందుకున్నారు. నాగండ్ల రవికుమార్ 2013 లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలను స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించి వారిని డాక్టర్స్ గా, ఇంజనీర్లుగా, లాయర్లుగా తీర్చి దిద్దడమే కాకుండా ఈ సంవత్సరం కార్పోరేట్ కళాశాలలకు దీటుగా స్టేట్ ఫస్ట్ రిజల్ట్స్ తీసుకువచ్చి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి వన్నె తెచ్చారు. అంతేకాకుండా శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ సర్వీసెస్ ద్వారా సింగరేణిలో సెక్యూరిటీ గార్డ్స్ మరియు హైదరాబాదులోని కార్పొరేట్ సంస్థలలో యువకులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. కావున కళాశాలలో ఈరోజు ప్రిన్సిపాల్, లెక్చరర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.వెంకన్న అకాడమిక్ ప్రిన్సిపాల్ ఎస్.తిరుపతి రెడ్డి లెక్చరర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 'భరోసా' కేంద్రాన్ని

# సందర్శించిన సీపీ సునీల్ దత్




ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5(నినాదం): లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అవరణలో వున్న భరోసా సెంటర్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ, సత్వర న్యాయానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్, సిఐ అంజలి, ఎస్సై స్రవంతిరెడ్డి,భరోసా టీమ్ పాల్గొన్నారు.

# అధికార బలంతో..వీగిన అవిశ్వాసం..







- వీగిన ఇల్లందు మున్సిపల్ అవిశ్వాసం..
- భారీగా మోహరించిన కాంగ్రెస్,బీఆర్ఎస్ శ్రేణులు..
- అధికార బలంతో కౌన్సిలర్స్‌ని కిడ్నాప్ చేశారని మాజీ ఎమ్మెల్యే ఫైర్..

ఇల్లందు,ఫిబ్రవరి5(నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును పదవి నుంచి దింపాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ వేసిన పాచిక పారలేదు.రాష్ట్రంలో బీఆర్ఎస్ చైర్మన్ లపై పెట్టిన అవిశ్వాసాలు నెగ్గుతుంటే..కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పై బీఆర్ఎస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నాటకీయ పరిణామాల నడుమ కోరం పూర్తి కాకపోవడంతో వీగిపోయింది.దీంతో బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ తగిలింది.గత పాలనలో బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్న దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై ఆది నుండి సొంత పార్టీ కౌన్సిలర్లే వ్యతిరేకిస్తున్నారు.మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం కోరుతూ పలువురు కౌన్సిలర్లు జట్టుకట్టారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు ముందే ఆనాటి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్,భర్త హరి సింగ్ నాయక్ నియంతృత్వ పాలనపై విసుకుచెందిన చైర్మన్ ముగ్గురు కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ గూటికి చేరిన విషయం విదితమే.అయితే రాష్ట్రంతో పాటు ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంతో కొన్ని రోజులు సజావుగానే సాగినా మరల అవిశ్వాసం తెరపైకొచ్చింది.అసమ్మతి కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కు చైర్మన్ పై అవిశ్వాసం పెట్టాలంటూ వినతి పత్రం అందజేయటంతో అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేశారు.వెంటనే అసమ్మతి కౌన్సిలర్లంతా క్యాంపుకు తరలి వెళ్ళి నేడు మున్సిపల్ కార్యాలయానికి విచ్చేశారు.ఇల్లందు పురపాలకంలో చైర్మన్ సహా 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు.వీరిలో కోరం ప్రకారం 17 మంది సభ్యులు హాజరవ్వాలి.ఒక్కరు తగ్గినా అవిశ్వాసం వీగుతుంది.ఈ నేపథ్యంలో నాటకీయ పరిణామాల నడుమ అవిశ్వాస సమావేశానికి 15 మంది మాత్రమే బీఆర్ఎస్ సభ్యులు హాజరవ్వడంతో అవిశ్వాసం వీగిపోయింది.సోమవారం మున్సిపల్ కార్యాలయానికి ప్రత్యేకాధికారి,జిల్లా ఆర్డీవో శిరీష చేరుకున్నారు.అవిశ్వాసం నెగ్గే ఫిగర్ లేకపోవడంతో కోరం పూర్తి కాకపోవడంతో అవిశ్వాసం వీగిందని ఆమె స్పష్టం చేశారు.దీంతో దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తిరిగి చైర్మన్‌గా కొనసాగనున్నారు.

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసారంటున్న బీఆర్ఎస్ నేతలు..**


అవిశ్వాసంకు మద్దతుగా వచ్చిన కొంతమంది కౌన్సిలర్లను కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కిడ్నాప్ చేసారు.మున్సిపల్ చైర్మన్ డీవీ పై అవిశ్వాసం కోరిన కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రక్రియ సవ్యంగా జరిగేందుకు తమకు రక్షణ కల్పించాలని హైకోర్టును ముందుగానే ఆశ్రయించారు.హైకోర్టు సదరు అవిశ్వాస ప్రక్రియ సవ్యంగా జరిగేందుకు రక్షణ కల్పించాలని పోలీసులకు ఆదేశాలు జారీచేసింది.ఈ నేపథ్యంలో ఇల్లందు పట్టణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ ను విధించారు.కొద్ది క్షణాలలో అవిశ్వాసం ప్రక్రియ మొదలౌతుంది అనగా ఎంపీడీవో కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు.హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా పోలీసుల ముందే ఒక సిపిఐ,బీఆర్ఎస్ కౌన్సిలర్లను లాక్కెళ్లారు.ప్రజాస్వామ్య రక్షణ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇదే తీరున వ్యవహరించడం వివాదాస్పదంగా మారింది.సంఘటన స్థలానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకురాలు హరిప్రియ నాయక్ కిడ్నాప్ ఘటనపై పోలీసులను నిలదీశారు.అవిశ్వాసం ప్రక్రియను సజావుగా సాగేందుకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని ఫైర్ అయ్యారు.హైకోర్టు ఆదేశాలు ఉన్నా పోలీసులు 144 సెక్షన్ విధించినా అధికారపార్టీ నాయకులకు అవేవి వర్తించలేదని ప్రతిపక్ష బీఆర్ఎస్ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీపీఐ కౌన్సిలర్ తనను ఎవరు కిడ్నాప్ చేయలేదని,తన పార్టీ నేతలతోనే తాను వెళ్ళినట్లు అనంతరం ప్రకటించారు.

అధికార బలంతో కౌన్సిలర్స్‌ని కిడ్నాప్ చేశారు..

హైకోర్టు ఆదేశాలు ఉన్న సభ్యులకు రక్షణ కల్పించలేదని,అధికార బలంతో బీఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు ను కిడ్నాప్ చేసారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.అవిశ్వాస పరీక్షకు మరో తేదీని ప్రకటించాలంటూ ఆందోళన నిర్వహించారు.ఎమ్మెల్యే కోరం కనకయ్య తన అనుచరులతో తమ కౌన్సిలర్ లను బలవంతంగా తీసుకెళ్లారంటూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ,బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళనకు దిగారు.అవిశ్వాస తీర్మానం ఓటింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించకుండ బెదిరింపులతో అవిశ్వాసం విగేటట్లు చేశారని మండిపడ్డారు.బీఆర్ఎస్ కౌన్సిలర్స్ 15 మంది ఉండటంతో అధికారులు ఆ పార్టీకి రెండు పర్యాయాలు సమయం కేటాయించిన సమావేశానికి హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది.ఈ విషయమై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలిపారు.

**భర్తను చూపించాలంటూ భార్య ఆందోళన**


3వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్‌రావు భార్య మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.భర్తను చూపించాలని కార్యాలయం గేటు ముందు ఆమె బైఠాయించారు.



# బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చుకున్న రకుల్

తన అందం, అభినయంతో టాలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించిన ఈ ఢిల్లీ భామ ప్రస్తుతం తన దృష్టిని అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. అయితే ఈ భామ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ క్రమంలో రకుల్ ప్రీత్ సింగ్ తన స్నేహితులకు బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది.థాయ్ లాండ్ వేడుకగా ఈ బ్యాచిలర్ పార్టీ జరుగగా.. ఈ పార్టీకి టాలీవుడ్ హీరోయిన్స్ ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్, మంచు లక్ష్మి తదితరులు హాజరయ్యారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 21న గోవాలోని ఓ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సమక్షంలో రకుల్ పెళ్లి గ్రాండ్‌గా జరుగనుంది. ఇదిలావుంటే.. రకుల్ ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు తమిళంలో తెరకెక్కుతున్న ఇండియన్ 2 సినిమాలో ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తోంది. రకుల్ తెలుగులో చివరగా 2021లో వచ్చిన కొండపొలంలో నటించింది. ఆ తర్వాత హిందీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది.

# విశ్వంభరలో చిరు సరసన త్రిష



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుం టుంది. తాజాగా ఈ మూవీ షూటింగ్‌లో చిరంజీవి కూడా జాయిన్ అయ్యాడు. ఇక ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. దీనికి సంబంధించి ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపారు. ఇక 'విశ్వంభర' షూటింగ్‌లో చిరంజీవితో పాటు త్రిష కూడా జాయిన్ అయినట్లు వెల్లడించారు. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్ట నుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

# గ్రామీ అవార్డులు గెల్చుకున్న భారతీయులు



శంకర్ మహదేవన్, జాకీర్ హుస్సేన్‌లకు అవార్డులు

సంగీత రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే 66వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాలకు చెందిన సినీ ప్రముఖులు తమ పాటలతో సందడి చేశారు. అంతర్జాతీయ వేదికపై జరిగిన ఈ వేడుకలో భారతీయ సంగీత కళాకారులు శంకర్ మహదేవన్ , జాకిర్ హుస్సేన్ విజయకేతనం ఎగురవేశారు. 'శక్తి' పేరుతో ఈ టీమ్ కంపోజ్ చేసిన 'దిస్ మూమెంట్' ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ అవార్డును సొంతం చేసుకుంది. జాన్ మెక్‌లాఫ్లిన్ (గిటార్), జాకిర్ హుస్సేన్ (తబలా), శంకర్ మహదేవన్(సింగర్), గణేశ్ రాజగోపాలన్ (వయోలిన్) ఇలా ప్రతిభ గల ఎనిమిది మంది 'శక్తి' బ్యాండ్ పేరుతో ఈ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది పోటీని ఎదుర్కొని 'శక్తి' టీమ్ విజేతగా నిలిచింది. వీరికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. అలాగే మిడ్ నైట్స్ ఆల్బమ్‌కు గానూ టేలర్ స్విఫ్ట్ ఆల్బమ్ ఆఫ్ ది ఈయర్ పురస్కారం అందుకున్నారు. శంకర్ మహదేవన్ మాట్లాడుతూ 'ప్రతి విషయంలో నాకు ఎంతో ప్రోత్సాహం అందించిన నా భార్యకు ఈ అవార్డును అంకితం చేస్తున్నాను. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా' అని తెలిపారు.

గ్రామీ - 2024 విజేతలు..

ఉత్తమ ర్యాప్ ఆల్బమ్ - మైఖేల్ (కిల్లర్ మైక్)

ఉత్తమ ఆఫ్రికన్ సంగీత ప్రదర్శన - టైలా (వాటర్)

ఉత్తమ రాక్ సాంగ్, ప్రదర్శన - బాయ్‌జెనియస్ (నాట్ స్ట్రాం÷-రగ్ ఎనఫ్)

ఉత్తమ రాక్ ఆల్బమ్ - పారామోర్ (దిస్ ఇజ్ వై)

ఉత్తమ కామెడీ ఆల్బమ్ - దేవ్ చాపెల్ ( వాట్స్ ఇన్ ఏ నేమ్)

ఉత్తమ కంట్రీ సాంగ్, సోలో ప్రదర్శన - క్రిస్ స్టేప్లెటన్ (వైట్ హార్స్)

మ్యూజిక్ వీడియో - జోనథన్ ÷-లక్రైడ్ ఎమ్ కూపర్ (ఐయామ్ ఓన్లీ స్లీపింగ్)

గ్లోబల్ మ్యూజిక్ ప్రదర్శన - జాకిర్ హుస్సేన్, బెలా ఫెక్ (పష్టో)

గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ - శక్తి (దిస్ మూమెంట్)

ఉత్తమ క్లాసికల్ సోలో వోకల్ ఆల్బమ్ - జూలియా బూల్లక్, సోలోయిస్ట్ (వాకింగ్ ఇన్ ద డార్క్)

# నటి శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు

### యూట్యూబర్‌పై సిబిఐ ఛార్జిషీటు



అలనాటి అందాల తార శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు సృష్టించిన ఓ యూట్యూబర్‌పై ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు సీబీఐ అధికారులు తాజాగా వెల్లడించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు చెందిన దీప్తి అనే మహిళ తాను సోషల్ మీడియాలో ప్రమోట్ అయ్యేందుకు శ్రీదేవి మృతి అంశాన్ని వాడుకున్నట్లు తెలిపారు.శ్రీదేవి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ దీప్తి.. సామాజిక మాధ్యమాల్లో అనేక చర్చలు జరిపింది. ఆ సందర్భంగా ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. శ్రీదేవి మరణంపై తాను సొంతంగా విచారణ జరిపినట్లు తెలిపింది. అందులో యూఏఈ, భారత్ ప్రభుత్వాలు నిజాలను దాచి పెట్టాయని ఆరోపించింది. తన వాదనలకు బలం చేకూర్చేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లేఖలతోపాటు, సుప్రీంకోర్టు, యూఏఈ ప్రభుత్వ డాక్యుమెంట్లను చూపించింది. దీంతో దీప్తిపై ముంబైకి చెందని న్యాయవాది చాందినీ షా.. సీబీఐకి ఫిర్యాదు చేశారు. ఆమె చూపిన పత్రాలన్నీ నకిలీవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో దీప్తి లాయర్ భరత్ సురేశ్ కుమార్ పేరును కూడా చేర్చారు. దీంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో దీప్తి చూపిన ప్రధాని, రక్షణ మంత్రి లేఖలు నకిలీవని నిర్ధారించారు. ఈ మేరకు ఆమెపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మరోవైపు సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై దీప్తి స్పందించారు.

# ఎఫ్-2 కాంబోలో అనిల్ రావిపూడి కొత్త చిత్రం



దర్శకుడు అనిల్ రావిపూడి మరోమారు తన పాత కాంబోనో రాబోతున్నాడు. బాలకృష్ణ తో 'భగవంత్ కేసరి' అనే విజయవంతమైన సినిమా చేసాడు. తరువాత అనిల్ రావిపూడి ఎవరితో చేస్తున్నాడనే విషయంపై ఇప్పుడు ఒక క్లారిటీ వచ్చింది. తన తదుపరి సినిమా వెంకటేష్ కథానాయకుడిగా చేస్తున్నాడు అని తెలిసింది. అయితే ఇందులో ఇంకొక కథానాయకుడిగా వరుణ్ తేజ్ కూడా నటిస్తున్నాడని అంటున్నారు. అయితే ఈ సినిమా మాత్రం 'ఎఫ్ 2' సినిమాకి సీక్వెల్ మాత్రం కాదంటున్నారు. ఎందుకంటే ఇంతకు ముందు వెంకటేష్, వరుణ్ తేజ్ ఇదే అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 2' అనే సినిమాలో

నటించారు అది చాలా పెద్ద హిట్ అయిన విషయం కూడా తెలిసిందే. ఆ తరువాత ఆ సినిమాకి సీక్వెల్ గా 'ఎఫ్ 3' కూడా వచ్చింది కానీ, అది 'ఎఫ్ 2' అంత విజయవంతం కాలేదు. ఇప్పుడు మళ్ళీ వెంకటేష్, వరుణ్ తేజ్ అనగానే ఆ సినిమాలకి సీక్వెల్ గా ఉంటుంది అని అనుకుంటున్నారు, కానీ ఇది పూర్తిగా దానికి భిన్నమైన కథ అని తెలిసింది. అందుకే ఆ సినిమాకి ఇది సీక్వెల్ కాదు అని అంటున్నారు. ఈ సినిమాకి కూడా దిల్ రాజు నిర్మాత అనే తెలిసింది. వెంకటేష్ తాజా చిత్రం 'సైంధవ్' సంక్రాంతికి విడుదలైంది, బాక్స్ ఆఫీస్ దగ్గర డిజాస్టర్ కూడా అయిన విషయం తెలిసిందే. ఇంకో పక్క వరుణ్ తేజ్ కి కూడా ఈమధ్య కాలంలో సరైన హిట్ సినిమా లేదు. ఇప్పుడు ఈ ఇద్దరికీ అనిల్ రావిపూడి ఈ సినిమాతో ఒక మంచి విజయం అందిస్తాడని అనుకుంటున్నారు. ఈసారి సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో ని తీసుకుంటున్నట్టుగా సమాచారం.